

వెన్నుపోటుకు
రెండేళ్లు
ANDHRA
PRADESH

## డీబీటీ ద్వారా లబ్ధి

| పథకం పేరు | లబ్ధిదారులు | మొత్తం (కోట్లలో) |
|---|---|---|
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 26,067 |
| జగనన్న వసతి దీవెన | 25,17,245 | 4,275.76 |
| జగనన్న విద్యాదీవెన | 29,65,930 | 12,609.68 |
| జగనన్న విదేశీ విద్యాదీవెన | 408 | 107.07 |
| YSR రైతు భరోసా | 53,58,366 | 34,378 |
| YSR సున్నా వడ్డీ పంట రుణాలు | 84,66,217 | 2,050 |
| YSR ఉచిత పంటల బీమా | 54,75,651 | 7,802 |
| ఇన్ పుట్ సబ్సిడీ | 34,41,500 | 3,261.61 |
| YSR మత్స్యకార భరోసా | 2,43,443 | 538 |
| YSR సున్నా వడ్డీ (SHGs) | 1,05,13,365 | 4,969 |
| YSR పెన్షన్ కానుక | 66,34,742 | 92,547 |
| YSR చేయూత | 26,98,931 | 19,189 |
| YSR ఆసరా | 78,94,169 | 25,570 |
| YSR బీమా | 1,03,171 | 1,848.70 |
| YSR కాపు నేస్తం | 3,58,613 | 2,029.92 |
| YSR నేతన్న నేస్తం | 82,130 | 982.98 |
| జగనన్న చేదోడు | 3,37,802 | 1,260.17 |
| YSR లా నేస్తం | 5,781 | 41.52 |
| YSR వాహన మిత్ర | 2,76,368 | 1,390.85 |
| YSR ఆరోగ్య ఆసరా | 23,28,832 | 1,390.85 |
| ఎంఎస్ఎంఈ రీస్టార్ట్ | 23,28,832 | 2,086 |
| అగ్రిగోల్డ్ బాధితులకు | 10,40,000 | 905.57 |
| అర్చకులు, ఇమామ్‌లు, మౌజమ్‌లు, పాస్టర్లకు | 77,290 | 37.71 |
| కోవిడ్ సాయం | 1,35,05,339 | 1,350.54 |
| YSR ఈబీసీ నేస్తం | 4,95,269 | 1,876.97 |
| YSR ఆరోగ్యశ్రీ | 39,38,985 | 12,463.62 |
| YSR కల్యాణమస్తు, షాదీ తోఫా | 56,194 | 427.27 |
| హౌసింగ్ | 21,31,564 | 12,295 |
| జగనన్న తోడు | 15,87,492 | 88.33 |
| **డీబీటీ మొత్తం** | **8,70,06,898** | **2,73,756** |

## నాన్ డీబీటీ ద్వారా లబ్ధి

| | | |
|---|---|---|
| జగనన్న తోడు (రుణాలు) | 16,73,576 | 3,373.73 |
| జగనన్న గోరుముద్ద | 43,62,782 | 6,568.41 |
| YSR సంపూర్ణ పోషణ | 35,70,675 | 9,894.11 |
| జగనన్న విద్యా కానుక | 47,40,421 | 3,366.53 |
| హౌస్ సైట్లు | 3,19,00,000 | 77,976.00 |
| YSR కంటి వెలుగు | 79,94,151 | 113.51 |
| టెన్త్ విద్యార్థులకు బైజూస్ కంటెంట్ | 9,52,925 | 1,306.00 |
| పీడీఎస్ బియ్యం | 1,46,12,662 | 31,920.00 |
| విద్యుత్ సబ్సిడీ (వ్యవసాయం, గృహ, పరిశ్రమలకు) | 39,77,310 | 50,087.03 |
| **నాన్ డీబీటీ మొత్తం** | **4,49,67,502** | **1,84,604.32** |
| **మొత్తం (DBT + NON DBT)** | **13,19,74,400** | **4,58,360.49** |

# సంక్షేమమే అజెండాగా..
# అభివృద్ధే ఆలంబనగా...

సుస్థిర సమగ్ర
పారదర్శక పాలన (2019-24)




# బాబు మోసాల మేనిఫెస్టో

(జూన్ 2024-జూన్ 2026)

## ● సూపర్ సిక్స్..
## ఈనాడు యాడ్ (9-5-2024)






● మేం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని బాండ్లపై సంతకాలు చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్




జూన్ 2024 నుంచి పథకాలన్నీ ప్రారంభం అంటూ బాండ్లలో పెట్టిన చంద్రబాబు


## ● బాండ్ల పేరిట
## చంద్రబాబు మోసం














### చంద్రబాబు రాసిచ్చిన బాండు ఇదే..







చంద్రబాబు నాయుడు అనే నేను... మన రాష్ట్ర ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని త్రికరణశుద్ధితో ప్రమాణం చేస్తున్నాను. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

# బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ
## సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్.. సూపర్ ఫ్లాప్

**1** **ఆడబిడ్డ నిధి**
18-50 సంవత్సరాల
వారికి ప్రతినెలా రూ.1500

**అమలు చేసింది సున్నా...**
నెలకు రూ.1,500 చొప్పున **ఏడాదికి ఇవ్వాల్సింది రూ.18,000**
**రెండేళ్లకు రూ.36,000 బాకీ**

**2** **నిరుద్యోగ భృతి**
నిరుద్యోగులకు
ప్రతి నెలా రూ.3,000

**అమలు చేసింది సున్నా...**
నెలకు రూ.3,000 చొప్పున **ఏడాదికి ఇవ్వాల్సింది రూ.36,000.**
**రెండేళ్లకు రూ72,000 బాకీ**

**3** **50 ఏళ్లకే పెన్షన్**
బీసీ, ఎస్సీ, ఎస్టీ,
మైనార్టీలకు నెలకు
రూ.4,000 పెన్షన్.

**అమలు చేసింది సున్నా...**
నెలకు రూ.4,000 చొప్పున ఏడాదికి ఇవ్వాల్సింది రూ.48,000.
**రెండేళ్లకు రూ.96,000 బాకీ..** పైగా పెన్షన్ల కత్తిరింపు.
**2024 మార్చిలో ఎన్నికల నాటికి 66,34,372 పెన్షన్లు ఉంటే..**
ఇప్పుడు 60,11,293కు తగ్గించారు. **6,23,079 కత్తిరింపు.**
**ప్రతి నెలా 25 వేల పెన్షన్ల కోత**

**4** **తల్లికి వందనం**
స్కూలుకు వెళ్లే  ప్రతి విద్యార్థికీ..
ఎంత మంది ఉంటే అంత
మందికి ఏడాదికి రూ. 15 వేలు

**2024-25 విద్యా సంవత్సరంలో పూర్తిగా ఎగ్గొట్టారు.**
రెండో ఏడాది కొందరికి **రూ.9వేలు,**
కొందరికి **రూ.10వేలు,** కొందరికి **రూ.13వేలు**
**పైగా 20 లక్షల మందికి కోత.**

**5** **ఫ్రీ బస్సు**
రాష్ట్రంలో మహిళలు
ఎక్కడికి వెళ్లినా
ఉచిత బస్సు

**ఆర్టీసీలో 16 కేటగిరీ బస్సులు ఉంటే,**
**5 కేటగిరీలకే పరిమితం**
**సరిపడా సర్వీసులు లేకపోవడంతో అందరికీ అందని ఫ్రీ బస్సు**
కొత్తగా వచ్చే ఎలక్ట్రిక్ బస్సుల్లో ఉచితం లేదు.
ఆర్టీసీ ప్రైవేటీకరణకు అడుగులు.. ఇప్పటికే 12 డిపోలు ప్రైవేటుపరం

**6** **దీపం**
ఏడాదికి 3 ఉచిత
గ్యాస్ సిలిండర్లు

**రెండేళ్లలో ఇవ్వాల్సిన సిలిండర్లు 6.**
కానీ ఇచ్చింది కేవలం 1 లేక 2.. రాష్టంలో 1.59 కోట్ల కుటుంబాలకు
గ్యాస్ కనెక్షన్లు. ఇందులో ఇచ్చింది కొందరికే..
కత్తిరిస్తూ పోతున్నారు. పదుల లక్షల సంఖ్యలో కోతలు!
**ఇచ్చిన ఈ ఒకటి రెండు సిలిండర్లు కొందరికే పరిమితం**

**7** **అన్నదాతా సుఖీభవ**
కేంద్రం ఇచ్చేది కాకుండా
రైతులకు ఏటా రూ.20,000

**తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు.**
రెండేళ్లకు గాను **రూ.40,000** ఇవ్వాల్సి ఉండగా ఇచ్చింది
రూ.14,000. రూ.26,000 బాకీ.. 7 లక్షల మంది రైతులకు కోత.

- అమ్మ ఒడి పేరు మార్చి, తల్లికి వందనం అని పెట్టి ప్రతిపిల్లాడికీ రూ.15వేలు చొప్పున, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఇస్తామని చెప్పి చిన్న పిల్లలనూ మోసం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తొలిఏడాది 2024-25 విద్యా సంవత్సరానికి ప్రతి పిల్లాడికీ రూ.15వేలు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండో ఏడాది కూడా ఇచ్చింది.. కొందరికి రూ.9వేలు, మరికొందరికి రూ.10వేలు, ఇంకొందరికి రూ.13వేలు. UDIES+ ప్రకారం రాష్ట్రంలో పిల్లల సంఖ్య 87,41,885 మంది అయితే, 20 లక్షల మందికి పథకాన్ని ఎగవేశారు.
- ప్రతి పిల్లాడికీ రూ.15 వేల చొప్పున ఇవ్వాలంటే ఏడాదికి రూ.13,112 కోట్లు ఖర్చుపెట్టాలి. కానీ తొలి ఏడాది ఇవ్వలేదు. రెండో ఏడాది బడ్జెట్లో రూ.13,112 కోట్లకు గాను కేటాయించింది రూ.8,456 కోట్లు. ఇచ్చింది రూ.8,389 కోట్లు మాత్రమే.
- ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులను నిలిపేశారు. YCRCP హయాంలో 15,713 స్కూళ్లలో పనులు పూర్తిచేసి, మరో 22,312 స్కూళ్లలో పనులను పూర్తయ్యే దశకు తీసుకువచ్చారు. మొత్తంగా రూ. రూ.8,524 కోట్లు ఖర్చు చేశారు. ఇంకో రూ. 4-5వేల కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా ఈ ప్రభుత్వం అన్ని పనులనూ నిలిపివేసింది.
- చందాలు, విరాళాలు ఇస్తేనే స్కూళ్లలో మిగిలిపోయిన నాడు-నేడు పనులు చేస్తామంటూ ఏకంగా సీఎం చెప్పడం దుర్మార్గం.



## విద్యా రంగం విధ్వంసం

- నాడు-నేడు కింద YSRCP ప్రభుత్వం కల్పించిన 11-13 రకాల సదుపాయలనూ చంద్రబాబు సరిగ్గా నిర్వహించకుండా ఉద్దేశ పూర్వకంగా మళ్లీ స్కూళ్లను దెబ్బతీస్తున్నారు. నాడు కల్పించిన ఫ్యాన్లు, ట్యూబు లైట్లు, పెయింటింగ్, ఫర్నిచర్, గ్రీన్ బోర్డు, ఆర్వో ప్లాంట్, రన్నింగ్ వాటర్ టాయిలెట్లు, మేజర్ మైనర్ రిపేర్లు, ఇంగ్లిష్ ల్యాబ్, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, స్మార్ట్‌టీవీ/IFP, కిచెన్ షెడ్ల నిర్వహణ దారుణంగా తయారైంది. రక్షిత తాగునీరు లేక రోగాలబారినపడి విద్యార్థులు మరణిస్తున్నారు. ఆర్వో ప్లాంట్లు మూలన పడ్డా పట్టించుకోవడంలేదు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. టాయిలెట్ల నిర్వహణ ఘోరంగా తయారైంది. ప్రభుత్వ స్కూళ్లకు మళ్లీ చీకటిరోజులు మొదలయ్యాయి.
- నిలిచిపోయిన హాస్టళ్ల ఆధునికీకరణ పనులు.
- రోజుకో మెనూతో పెట్టే గోరుముద్ద ఘోరమైన ముద్దగా తయారైంది. పాడైపోయిన మధ్యాహ్న భోజనం తిని చాలా మంది ఆస్పత్రుల పాలయ్యారు. ఈ రెండేళ్లలోనే ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో 29 మంది పిల్లలు చనిపోయారు.
- ఇంగ్లీష్ మీడియం ఎత్తివేశారు. పేదల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు. సీబీఎస్ఈని రద్దు చేశారు. సీబీఎస్ఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణాన్ని అడ్డుకుని పేదవాడికి అంతర్జాతీయ నాణ్యతతో కూడిన విద్యను అందనీయకుండా రాక్షసుల్లా అడ్డుపడ్డారు.
- మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్‌ను నిర్వీర్యం చేశారు.
- టోఫెల్, హై ఎండ్ టెక్నాలజీలపై క్లాసులను ఎత్తివేశారు.
- 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీని రద్దు చేశారు.
- విద్యాకానుకను అపహాస్యం చేసి, నాణ్యతలేని బ్యాగులు, పుస్తకాలు ఇస్తున్నారు. బై లింగువల్ టెక్స్ బుక్స్ కాన్సెప్ట్‌ను ఎత్తివేశారు.
- నాణ్యమైన విద్యా బోధన కోసం శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, ఫౌండేషన్+, ప్రి హైస్కూల్, హైస్కూల్+గా స్కూళ్లను ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది.
- ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో తుగ్లక్ నిర్ణయాలు. అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్లను తొలగించారు. నెలలకొద్దీ ప్రక్రియను సాగదీసి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు సృష్టించారు.
- అసమర్థ పనితీరు వల్ల స్కూళ్లకు 17,99,876 మంది దూరమయ్యారు.
- ఈ రెండేళ్లలో 4,64,000 మంది డ్రాప్ అవుట్ కాగా, 2026-27 విద్యా సంవత్సరంలో ఇప్పటికే 1 లక్షల మంది చదువు మధ్యలోనే ఆపేయడం ప్రభుత్వ స్కూళ్లలో దారుణమైన పరిస్థితులకు నిదర్శనం.
- పిల్లలు బడి మానేస్తే తల్లిదండ్రులకు మెసేజ్ వెళ్లే వ్యవస్థ నాశనం. సచివాలయ ఉద్యోగి ఆధ్వర్యంలో వాలంటీర్లు వెళ్లి ఆ పిల్లలను మళ్లీ బడికి తీసుకు వచ్చే విధానమూ నాశనం.
- ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు తగ్గిపోయాయి. 470 కాలేజీల్లో సగం కూడా అడ్మిషన్లు దాటలేదు.
- 60 కంటే తక్కువ పిల్లలు ఉన్న 32,595 స్కూళ్ల మూసివేతకు కుట్ర .
- 650 మండలాల్లో కో- ఎడ్యుకేషన్, బాలికల కోసం మరొక జూనియర్ కాలేజీ ఏర్పాటు ప్రణాళికకు గండికొట్టారు.
- విద్యాదీవెన, వసతి దీవెనను నాశనం చేశారు. త్రైమాసికం అవగానే గత ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తే, ఈ ప్రభుత్వం దాన్ని ధ్వంసం చేసింది. ఈ జూన్ నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 6,930 కోట్లు, వసతి దీవెన రూ.3,900 కోట్లు కలిపి మొత్తంగా రూ.10,830 కోట్లు పెండింగ్ పెట్టారు.
- అంటే ఈరెండు పథకాలను పాతరేయాలన్నదే చంద్రబాబు ఉద్దేశమని స్పష్టంగా కనిపిస్తోంది.
- విద్యార్థులకు కలలకు రెక్కలు అన్నారు. చివరకు వారి రెక్కలను విరిచేశారు. విదేశీ విద్యాదీవెన పూర్తిగా మరుగున పడేశారు.
- కరిక్యులమ్‌లో ఆన్‌లైన్ వర్టికల్స్, తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌ను దెబ్బతీశారు.
- నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలకోసం గవర్నమెంటు ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకుంటున్న 12 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లకు ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కోర్సులను Edex ద్వారా YSRCP ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తే, అక్కసుతో దాన్ని రద్దుచేశారు.
- యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి YSRCP హయాంలో నోటిఫికేషన్ ఇస్తే, అప్పట్లో కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారు. నోటిఫికేషన్ రద్దుచేసి భర్తీని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారు. ఇప్పుడు తమ పార్టీ సానుభూతిపరులతో నింపడానికి కుట్రలు పన్నుతున్నారు.
- యూనివర్సిటీలను కలుషిత రాజకీయ కేంద్రాలుగా మార్చారు. ఉద్దేశపూర్వకంగా భయపెట్టి, బెదిరించి, దాడులు చేసి వీసీలతో బలవంతంగా రాజీనామాలు చేయించారు.
- యూనివర్సిటీల నిధులు పదేపదే దారి మళ్లించారు.

- రెండేళ్లలో చంద్రబాబు రాష్ట్రంలో ప్రజారోగ్యరంగాన్ని, ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో పెంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని దెబ్బతీశాడు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని దూరంచేసి, లక్షలాది కుటుంబాలను రోడ్డుమీద నిలబెడుతున్నాడు.
- పేదలకు సంజీవనిగా మారిన ఆరోగ్యశ్రీకి చంద్రబాబు ఉరివేశాడు. ఆరోగ్య శ్రీ కింద నెట్ వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం ఈ రెండేళ్లలో రూ.3,746 కోట్లు బకాయిలు పెట్టింది. బకాయిలు చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు చేతులెత్తేశాయి. ప్రభుత్వం రుణాలు తీసుకుని ఆస్పత్రులకు ఇస్తే, వడ్డీ మాత్రం ఆ ఆస్పత్రులు చెల్లించాలని మతలబు. సేవలు అందక పేదల ఇక్కట్లు. వైద్యంకోసం ఆస్తులు అమ్ముకుంటున్న వైనం.
- రూ.25లక్షల వరకూ పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఆరోగ్య శ్రీని ఎత్తివేసి, కమీషన్లకోసం ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం.
- చికిత్స కాలంలో రోజుకు రూ.225, నెలకు రూ.5వేలు జీవనంకోసం పేదరోగి కుటుంబానికి ఇచ్చే ఆరోగ్య ఆసరా పథకాన్ని రద్దుచేసిన చంద్రబాబు.
- 2,204 కొత్త వాహనాలతో బలోపేతం చేసిన 104,108, తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ వ్యవస్థ నాశనం. నిర్వహణ లేక ప్రమాదంలో ఉన్నవారికి అందని ఎమర్జెన్సీ సేవలు. నిర్వహణలేక, డీజిలు లేక ఎక్కడపడితే అక్కడ ఆగిపోతున్న అంబులెన్స్‌లు.



## వైద్య ఆరోగ్య రంగం నిర్వీర్యం

- 104, 108 ఎంప్లాయీస్ ధర్నాలు చేస్తున్నారు. నెలల తరబడి జీతాలు అందడం లేదని ఆందోళన చేస్తున్నారు. ప్రాణాపాయంలో ఉండి 108కు ఫోన్ చేస్తే స్పందించని దుస్థితి.
- ఆస్పత్రుల్లో పనిచేయని ఏసీలు, జనరేటర్లు, ఫ్యాన్లు. ఆస్పత్రుల నిండా అపరిశుభ్రత. ప్రభుత్వ ఆస్పత్రులకు రోగులు రానీయకుండా చేసే కుట్ర.
- ప్రభుత్వ బోధనాసుపత్రులు, ఇతర ఆస్పత్రుల్లో సర్జికల్స్, సిరంజి, సూది, దూది కొరత.
- జగనన్న హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో WHO, GMP ప్రమాణాలున్న 562 మందులు లభ్యం. ఇప్పుడు ఒక్క మందుబిళ్ల దొరకని దుస్థితి.
- వ్యాధి ముందస్తు నివారణ, ఇంటివద్దకే ఉచిత వైద్యసేవలు, మందులు లక్ష్యంతో వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆరంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను దుర్మార్గంగా ఎత్తివేసిన చంద్రబాబు.
- ప్రతి మండలానికి 2 PHCలు, ప్రతి PHCకి ఇద్దరు డాక్టర్లు, రెండు 104లను ఫ్యామిలీ డాక్టర్ కోసం జగనన్న ప్రభుత్వం పెడితే, దాన్ని మూలన పడేసిన చంద్రబాబు.
- వైద్య ఆరోగ్య శాఖలో జీరో వేకెన్సీ పాలసీకి మంగళం. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో 53 వేల మందిని నియమిస్తే, ఇప్పుడు ఖాళీలతో రోగులకు అందని సేవలు. జీరోవేకెన్సీ కోసం ఏర్పాటు చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డును రద్దుచేసిన పచ్చ ప్రభుత్వం.
- CHCల్లో పనిచేస్తున్న 152 స్పెషలిస్టు డాక్టర్లకూ పొగబెట్టారు. అధికారంలోకి రాగానే వారిని తీసేశారు.
- వైద్య ఆరోగ్యశాఖలో నోటిఫికేషన్ ద్వారా సెలెక్ట్ అయిన సిబ్బందిని కూడా బలవంతంగా పంపించేశారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకూ పొగబెట్టారు.
- ప్రభుత్వ రంగంలోకి 11 టీచింగ్ ఆస్పత్రుల్లో నాడు-నేడు సహా అప్‌గ్రేడేషన్ పనులకోసం జగనన్న రూ.3,820 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోంది. ఈ టీచింగ్ ఆస్పత్రులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కుట్ర పన్నుతోంది.
- ప్రతి జిల్లాకూ ఒక టీచింగ్ ఆస్పత్రి ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో 17 కొత్త గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను జగనన్న మొదలుపెట్టి, శరవేగంగా పనులు ముందుకు తీసుకువెళ్తే అందులో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ఇలా 5 కాలేజీలను ప్రారంభించి, పాడేరు, పులివెందుల, పిడుగు రాళ్లలో మరో 3 కాలేజీలను సిద్ధంచేస్తే, ఆరు మినహా 11 కాలేజీలను అప్పనంగా తన మనుషులకు, బినామీలకు అమ్మేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడు.
- పులివెందుల మెడికల్ కాలేజీకి సీట్లు వస్తే వద్దంటూ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసి తీరని ద్రోహం చేశాడు. పాడేరులో సీట్ల సంఖ్యను కుదించేశాడు.
- మొదట విడతలో జగనన్న ప్రారంభించిన కాలేజీల్లో కూడా సీట్ల సంఖ్యను, సిబ్బంది సంఖ్యను కుదించి, చంద్రబాబు వాటిని దెబ్బతీస్తున్నాడు.
- మొత్తంగా 2,450 సీట్లను రాష్ట్రంలో మన పిల్లలకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని నిలుపుదల చేశాడు.
- ఆస్పత్రుల్లో మిగిలిపోయిన నాడు-నేడు పనులు ఎక్కడివి అక్కడే ఉన్నాయి. నాడు జగనన్న ప్రభుత్వంలో ఏరియా, సీహెచ్‌సీ, పీహెచ్‌సీల అభివృద్ధికి రూ.1,223 కోట్లు ఖర్చుపెట్టారు.
- ప్రతి ITDAలో ఒక మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రికోసం రూ.246 కోట్లతో చేపట్టిన పనులు కడపలో పూర్తైతే, సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో చేపట్టిన పనులు ఈ ప్రభుత్వం రాగానే అర్థంతరంగా ఆపేశారు. మారుమూల ప్రాంత ప్రజలకు తీరని అన్యాయంచేశారు.
- 2500 మంది జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్రంలో 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా, అందులో ఏఎన్ఎం, ఆశ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సేలందించేలా, 12 రకాల వైద్య సేవలు, 14 రకాల మందులు అందుబాటులోకి తెస్తే, మొత్తం ఈవ్యవస్థను నీరుగార్చారు. అక్కడక్కడా మిగిలిపోయిన విలేజ్ క్లినిక్స్ భవనాల నిర్మాణాలను నిలిపేశారు.
- విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురంలలో ఆరు క్యాన్సర్ సెంటర్ల కోసం జగనన్న సంకల్పించి విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, కడపల్లో పూర్తిచేస్తే మిగిలిన చోట్ల అవి అలానే ఉండిపోయాయి.
- ఉత్తరాంధ్రలో కిడ్నీ బాధితుల కోసం పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను జగనన్న కడితే ఇప్పుడు స్పెషలిస్టు డాక్టర్లను తీసేసి నిర్వీర్యం చేశారు.
- మార్కాపురంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణాన్ని నిలిపేశారు.
- ఆరోగ్య సురక్ష శిబిరాల ఊసే లేదు.
- కంటివెలుగు కార్యక్రమం ఆగిపోయింది.



# వ్యవసాయం.. సంక్షోభం...


- రైతు భరోసా పేరు మార్చి అన్నదాతా సుఖీభవ అన్నారు. కేంద్రం ఇచ్చేది కాకుండా ప్రతిఏటా రూ.20వేలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాది చంద్రబాబు ఎగ్గొట్టారు. రెండో ఏడాది కౌలు రైతుల, ROFR పట్టాలున్న గిరిజనులు సహా సుమారు 7 లక్షల మందికి దూరం చేశారు. వైయస్సార్‌సీపీ హయాంలో 53.52 లక్షల మందికి ఇవ్వగా, 46.86 లక్షల మందికే పరిమితం.
- అన్నదాతా సుఖీభవ కింద రెండేళ్లకు రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా, ఇచ్చింది కేవలం రూ.14 వేలు మాత్రమే.
- సీజన్‌కు ముందు ఇచ్చి రైతుకు తోడుగా వైయస్సార్‌సీపీ నిలిస్తే, ఇప్పుడు అరొకొరే.. అదీ ఎప్పుడు ఇస్తారో తెలియడంలేదు.
- ఉచిత పంటల బీమా పథకాన్ని నిర్దాక్షిణ్యంగా ఎత్తివేశారు.
- రైతులకు అండగా నిలిచేందుకు, మొత్తం ప్రీమియం భారాన్ని ప్రభుత్వమే భరించి, ఆ ఐదేళ్ల కాలంలో రూ.7,802 కోట్లు రైతులకు ఇన్సూరెన్స్ కింద వైయస్సార్‌సీపీ ప్రభుత్వం చెల్లిస్తే, ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. రూ.3వేల కోట్లకుపైగా రైతులకు చెల్లించాల్సిన పంటల బీమా డబ్బులను ఇవ్వలేదు.
- తుపాన్లు వచ్చి నష్టపోయినా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 16 సార్లు తుపానులు, వాయుగుండాలు, అల్పపీడనాలు వచ్చాయి. రైతులకు ఇవ్వాల్సిన రూ.1,100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని బకాయిపెట్టారు.
- 2025 అక్టోబరులో మొంథా తుపాను వచ్చి దాదాపు 15లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే దాన్ని 4.27 లక్షల ఎకరాలకు కుదించారు. ఇలా కుదించినా సరే, ఒక్క రైతుకూ ఇప్పటివరకూ ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూపాయి కూడా ఇవ్వలేదు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ అందేది.
- ఈ రెండేళ్లలో రైతు పండించిన ఏ పంటకూ కూడా గిట్టుబాటు ధర లేదు. రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి దగ్గర నుంచి మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశనగ, అరటి, చీనీ, కోకో, పొగాకు, మామిడి.. ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదు.
- చంద్రబాబు నిర్వాకాల వల్ల 2023-24, 2024-25 వ్యవసాయ సీజన్లకు సంబంధించి సరైన ధరలు లేక వేల కోట్లు నష్టపోయారు.
- పొగాకు, శెనగ, మొక్కజొన్న, వరి వంటి నాలుగు ప్రధాన పంటల్లో రైతులు రెండేళ్లలో మొత్తం రూ.7,900 కోట్ల నష్టం చవిచూశారు.
- వేరుశెనగ విత్తనాల ఖర్చు ఎకరానికి రూ.10 వేల వరకు పెరిగినా, రైతులకు సబ్సిడీ విత్తనాలపై ఈ ప్రభుత్వం మాట్లాడటం లేదు.
- పొగాకు రైతులకు రెండు రబీ సీజన్లలో ధర పతనమైంది. పెరిగిన వ్యయాలతో కలిపి రూ.2,230 కోట్ల నష్టం చవిచూశారు.
- శెనగ రైతులు రెండేళ్లలో సుమారు రూ.3,300 కోట్లు, మొక్కజొన్న రైతులు ఈ ఏడాది సుమారు రూ.3,150 కోట్లు, వరి రైతులు కూడా పుట్టికి వేల రూపాయలు నష్టపోయారు.
- ఎరువుల ధరలు 10% నుంచి 40% వరకు పెరిగి భారం పడింది.
- ధరల స్థిరీకరణ నిధిని పూర్తిగా రద్దుచేసిన పరిస్థితి. వైయస్సార్‌సీపీ హయాంలో ఏటా రూ.3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధిపెట్టి, 5 ఏళ్లలో రూ. 7,802 కోట్లు ఖర్చు చేసి జగనన్న ఆదుకున్నారు.
- వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.2051 కోట్లు రైతులకు పంట రుణాలపై సున్నా వడ్డీ రాయితీగా చెల్లించగా.. నేడు ఎత్తివేశారు.
- విత్తనం దగ్గర నుంచి పంట అమ్మకం వరకూ రైతులను చేయి పట్టుకుని నడిపించే ఆర్‌బీకే వ్యవస్థ ధ్వంసం. మిగిలిపోయిన ఆర్బీకేలను పూర్తి చేయట్లేదు. పేరు మార్పు తప్ప చేసింది శూన్యం.
- దళారుల్లేకుండా పంటలు కొనుగోలు చేసే వ్యవస్థ ధ్వంసం. ఆర్‌బీకేల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా లేదు.
- ఎరువుల కొరత సృష్టించి రూ.250 కోట్ల స్కామ్‌కు పాల్పడ్డారు. యూరియా కోసం రైతులు అగచాట్లు పడ్డారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ఘర్షణలు, ఉద్రిక్తతలు, పోలీసులు లాఠీఛార్జి లాంటి పరిస్థితులు నేడు చూస్తున్నాం. వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ, ఎక్కడా ఇలాంటి ఘటనలు జరగలేదు.
- చంద్రబాబు వచ్చాక ఇ- క్రాప్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది.
- చంద్రబాబు చేసిన దారుణాల వల్ల ఒక్క 2025లోను 393 మంది రైతులు, 2,472 మంది రైతు కూలీలు ఆత్మ హత్య చేసుకున్నారు. ఇవి ప్రభుత్వ లెక్కలే. పరిగణలోకి తీసుకోని వారి సంఖ్య చాలా ఉంది. బాధిత కుటుంబాలకు పైసా కూడా పరిహారం చెల్లించలేదు.
- రెండేళ్లలో ఆక్వా రైతుల నడ్డి విరిచారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం యూనిట్ కరెంట్‌ను రూ.1.5కే అమలు చేస్తే, ఇప్పుడది ప్రశ్నార్థకం.
- సీడ్, ఫీడ్, ఆక్వా ఉత్పత్తుల విక్రయంలో రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చైర్మన్‌గా పెట్టిన అప్సడాను పూర్తిగా నిర్వీర్యం చేశారు.
- అప్సడా అనుమతి లేకుండా టీడీపీ వారికి చెందిన కంపెనీలు సిండికేట్‌గా మారి ఫీడ్ ధరలు టన్నుకు రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. ప్రతినెలా వారి నుంచి కమీషన్లు తీసుకుని, ప్రభుత్వ పెద్దలు వారికి వత్తాసు పలుకుతున్నారు.



# మహిళలకు మోసం..

- మహిళా సాధికారితను దారుణంగా దెబ్బతీసిన చంద్రబాబు. ఆర్థిక స్వాలంబన, స్వయం ఉపాధి పథకాల రద్దుతో వారికి వెన్నుపోటు.
- నాబార్డు నివేదిక ప్రకారం చూస్తే.. 2024-25లో ఏకంగా రూ.41,623 కోట్లు అచీవ్‌మెంట్ కింద బ్యాంక్ లింకేజీస్ ఫర్ సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ ఇస్తే.. 2025-26 వచ్చేసరికి ఏకంగా 10 నెలల కాలానికి అది రూ.30,698 కోట్లకు పడిపోయింది.
- అదే వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి సంవత్సరం అది పెరుగుతూ పోయింది. ఆ వివరాలు చూస్తే.. 2020-21లో రూ.20,808 కోట్లు, 2021-22లో రూ.33,568 కోట్లు, 2022-23లో రూ.38,014 కోట్లు, ఆ తర్వాత చివరి ఏడాది 2023-24లో ఏకంగా రూ.49,626 కోట్లకు వైయస్ జగన్ పెంచుకుంటూ వెళ్లారు.

- చంద్రబాబునాయుడు హయాంలోకి వచ్చేసరికి ఏకంగా రూ.49,626 కోట్ల నుంచి 2024-25 సంవత్సరానికి అక్కచెల్లెమ్మలకు బ్యాంక్ క్రెడిట్ లింకేజీ రూ.41,623 కోట్లకు తగ్గిపోయింది. 2025-26లో 10 నెలల కాలానికి చూస్తే ఏకంగా రూ.30,698 కోట్లకు పడిపోయింది.




- మహిళా సాధికారత కాదు.. మహిళలను చంద్రబాబు మోసం చేస్తున్నాడని చూపించే ఉదాహరణ ఇది. మళ్లీ ఇప్పుడు వారిని మోసం చేసేందుకు పారిశ్రామిక వేత్తలను చేస్తానని తప్పుడు వాగ్దానాలు చేస్తున్నాడు.
- మహిళా సాధికారత కోసం అప్పట్లో వైయస్సార్ సీపీ ప్రభుత్వం అమూల్‌ను తీసుకొచ్చింది. హిందుస్థాన్ లివర్‌ను తీసుకొచ్చింది, ప్రొక్టర్ అండ్ గ్యాంబుల్ తీసుకొచ్చింది, ఐటీసీ, రిలయన్స్‌ను తీసుకొచ్చింది.
- ఇలాంటి మల్టీనేషనల్ కంపెనీలను తీసుకురావడమే కాకుండా, బ్యాంక్ లింకేజీలను టైయ్యప్ చేసి ప్రతి అక్కను, చెల్లెమ్మను లక్షాధికారిని చేయాలని మహిళా సాధికారత కోసం ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం, జగనన్న తోడు, జగనన్న చేదోడు, నేతన్న నేస్తం, వాహన మిత్ర, సున్నావడ్డీ.. ఇలాంటి విప్లవాత్మక పథకాలను వైయస్ జగన్ అమలు చేశారు. అక్కచెల్లెమ్మలను నిలబెట్టే కార్యక్రమం జగన్ చేస్తే.. చంద్రబాబు హయాంలో అవన్నీ రద్దు చేయడంతో వారికి తీవ్ర నష్టం జరుగుతోంది.
- ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, డ్వాక్రా గ్రూపులకు సున్నావడ్డీ, జగనన్న తోడు పథకాల నిలిపివేత.
- ఆసరా ద్వారా రూ.25,571 కోట్లు, చేయూత ద్వారా రూ.19,129 కోట్లు, కాపు నేస్తం ద్వారా రూ.2,029 కోట్లు, ఈబీసీ నేస్తం ద్వారా రూ.1,876 కోట్లు, సున్నా వడ్డీ పథకం ద్వారా రూ.4,969 కోట్లు, జగనన్న తోడు పథకం కింద వడ్డీ రాయితీగా రూ.88 కోట్లు అందించిన జగనన్న.
- గత ప్రభుత్వ ప్రథకాలనూ నిలిపేయడమే కాదు, ఇస్తానన్న పథకాలను గాలికి వదిలేసిన చంద్రబాబు.
- ఆడ బిడ్డ నిధి హామీ చెత్తబుట్టపాలు. నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18,000, రెండేళ్లలో రూ.36వేలు బాకీ.
- 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, మైనార్టీ మహిళలకు నెలకు రూ.4వేల పెన్షన్ ఇవ్వని చంద్రబాబు. రెండేళ్లకు గానూ రూ.96వేలు బాకీ.
- ప్రతి ఏటా మూడు సిలెండర్లు ఇస్తామని హామీ. రెండేళ్లకు ఇచ్చింది 1-2 సిలెండర్లు మాత్రమే. అదికూడా అరకొరే. గ్యాస్ సిలెండర్ల డబ్బుల కోసం మహిళల ఎదురుచూపులు.
- రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా మహిళలకు ఉచిత బస్సు అన్నారు. ఆర్టీసీలో 16 కేటగిరీ సర్వీసులు ఉంటే, 5 కేటగిరీలకే పరిమితం చేశారు. కొత్తగా కొనే బస్సుల్లో ఉచితం లేదని ప్రకటించేశారు.
- రెండేళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా, ఒక ఇల్లు కూడా అక్క చెల్లెమ్మలకు ఇవ్వని చంద్రబాబు. ఐదేళ్లలో జగనన్న 31.19 లక్షల ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడమే కాకుండా, 21.75 లక్షల ఇళ్లు మంజూరుచేసి ఇచ్చిన జగనన్న. దాదాపు 10 లక్షల ఇళ్లు నిర్మాణాన్ని పూర్తిచేసిన వైయస్సార్‌సీపీ ప్రభుత్వం.
- జగనన్న హయాంలో ఇళ్ల పట్టాల రూపేణా 71 వేల ఎకరాలు పేద మహిళలకు పంపిణీ. ఒక్కో ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి రూ.2.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ విలువ. ఇలాంటి కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యంచేసి, పేదలకు గూడు లేకుండా చేస్తున్న చంద్రబాబు.
- అమరావతిలో 50వేల మంది పేదలకు ఇచ్చిన పట్టాలను రద్దు చేసిన చంద్రబాబు. రెండేళ్లలో వారికి ఒక్క పట్టా కూడా ఇవ్వలేదు.
- మహిళలు, చిన్నారుల రక్షణకోసం తెచ్చిన దిశ కార్యక్రమాన్ని రద్దు చేసిన చంద్రబాబు. మహిళలు, చిన్నారుల భద్రతను, రక్షణను ప్రమాదంలో పెట్టిన చంద్రబాబు.
- వైయస్సార్ పెళ్లికానుక రద్దు.



## యువతకు చంద్రబాబు దగా..

- నిరుద్యోగులకు మళ్లీ చంద్రబాబు వెన్నుపోటు. మోసంగా మిగిలిన నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి. రెండేళ్లలో రూ.72వేల బాకీ.
- చంద్రబాబు చర్యలతో భారీగా పెరిగిన నిరుద్యోగ రేటు.. జాతీయ సగటు 5.2% ఉంటే.. ఏపీలో 8.2%గా ఉందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వెల్లడి.
- ఏటా జనవరి ఫస్ట్ న జాబ్ క్యాలెండర్ హామీ గాలికి ఎగిరిపోయింది. చివరకు ఉగాది రోజున 10 వేల పోస్టులంటూ డ్రామాలాడారు.
- గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లలో 19 నోటిఫికేషన్ల ఫలితాలు పెండింగ్‌లో పెట్టిన చంద్రబాబు, ఏటా 75 వేల మంది ఉద్యోగ అర్హత కోల్పోతున్నా పట్టించుకోని దుస్థితి.
- వాలంటీర్ల జీతం రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, వారిని నట్టేట ముంచి, 2.6 లక్షల మంది తొలగింపు.
- రేషన్ వాహనాలను రద్దుచేసి, వాటిపై ఆధారపడ్డ 18వేల మంది కుటుంబాలను రోడ్డుపాలు చేసిన చంద్రబాబు ప్రభుత్వం.
- ఏపీ ఫైబర్ నెట్‌లో 800 మంది తొలగింపు.
- ఉపాధి హామీలో వందలమంది ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపు.
- ఏపీఎండీసీలో రాజకీయ ముద్ర.. 400 మంది ఉద్యోగుల తొలగింపు.
- స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండే అనేకమంది తొలగింపు.
- బెదిరింపులు, దాడులతో వందలమంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల రాజీనామా. నైట్ వాచ్‌మెన్లు, స్కూళ్లలో మరుగు దొడ్లు శుభ్రం చేసే కార్మికులపైనా కక్షగట్టి తొలగింపు.

- పశు సంవర్ధకశాఖలో చిరుద్యోగులైన బిజినెస్ ప్రాసెసింగ్ ఆపరేటర్లు, టెలిఫోన్ ఆపరేటర్లు, ఐటీ ప్రోగ్రామర్లు తొలగింపు.
- కాంట్రాక్టు ఉద్యోగులకు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలానికే జీతాలు ఇచ్చేలా, మధ్యవర్తులను, దళారీలను తొలగించేలా వైయస్. జగన్ హయాంలో ఆప్కాస్ తీసుకు వస్తే, ఇప్పుడు దాన్ని మూసివేసే ప్రయత్నాలు చేస్తున్నారు. వేలమంది ఉద్యోగులను తొలగించి, టీడీపీ కార్యకర్తలు, వారి అనుయాయులతో నింపుతున్నారు.
- జగనన్న ప్రభుత్వంలో ఇచ్చిన డిగ్రీ, జూనియర్ లెక్చరర్స్, పాలిటెక్నిక్ లెక్చరర్స్ తదితర పోస్టులకు పరీక్షలు నిర్వహించడంపై బాబు ప్రభుత్వం మీనమేషాలు
- ఆర్టీసీ విలీనం ద్వారా 58 వేల మంది ఉద్యోగాలు క్రమబద్ధీకరించిన జగన్..ఇప్పుడు ఆర్టీసీనే ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు కుట్ర.



## మెగా డీఎస్సీనా మోసాల డీఎస్సీనా?

- చంద్రబాబు ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో ఉద్యోగార్థులను మోసం చేస్తూ దగా డీఎస్సీగా మార్చింది. పారదర్శకతకు పాతరేసి పేపర్లు లీక్ చేశారు.
- పేపర్లు లీక్.. డేటా డిలీట్.. మెరిట్ లిస్టు మాయం..ఇదీ చంద్రబాబు హయాంలో డీఎస్సీ నిర్వహణా తీరు.
- వైయస్ జగన్ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దుచేసి, ఉద్దేశ పూర్వకంగా ఆలస్యంచేసి, కొత్తగా మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి, దాన్ని పబ్లిసిటీకి వాడుకుని, తీరా పరీక్షల్లో చంద్రబాబు ప్రభుత్వం చేసిన నిర్వాకాలు, స్కాంలతో ఉద్యోగార్థులకు ద్రోహం చేశారు.
- చంద్రబాబు సుపుత్రుడు లోకేష్ శాఖలో లీకులతో సాగిన "డార్క్ ఆపరేషన్"ను ఎందుకు దాచిపెడుతున్నారు? పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న SCERT అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చింది? ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారు?
- మెరిట్ లిస్టులను ఎందుకు దాచారు? టాపర్ వివరాలను ఎందుకు తొలగించారు? సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు ఎందుకు పంపారు?
- కలెక్టర్ కార్యాలయాల్లో ఎంపికైన వారి జాబితాలు ఎందుకు పెట్టలేదు? రూ.15 లక్షలకు "స్పోర్ట్స్ కోటా" పోస్టులకు బేరసారాలా? టీడీపీకి చెందిన నాయకుడే ఈ డీల్స్ కుదిర్చిన మాట వాస్తవం కాదా? ఎప్పుడూ క్రీడా మైదానంలో అడుగు పెట్టని వాళ్లకి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన మాట వాస్తవం కాదా? ఇంటికే పిలిచి డీల్స్ చేస్తారా? రిక్రూట్‌మెంటా? లేక వేలం పాటా? ప్రతిభ ఉన్న ఉద్యోగార్థుల మాటేమిటి?
- టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్ అయినప్పటికీ, ఉన్నపళంగా టెట్ కన్వీనర్‌ను తొలగించి విద్యా శాఖలోని జాయింట్ డైరెక్టర్‌ను డీఎస్సీ కన్వీనర్‌గా ఎందుకు పెట్టారు? దీనివెనుక మతలబు ఏంటి?
- మెగా డీఎస్సీ.. మెగా లీక్.. మెగా అవినీతి.. చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దీనికి బాధ్యత వహిస్తూ లోకేష్‌ను పదవి నుంచి తప్పించి, వెంటనే సీబీఐ దర్యాప్తును కోరాలని డీఎస్సీ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు...!



## ఉద్యోగులకు చంద్రబాబు దోకా

- ఉద్యోగులను దారుణంగా మోసం చేస్తున్న చంద్రబాబు.
- ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్. ఈ జూన్ వస్తే 5వ డీఏ కూడా పెండింగ్. ప్రతి ఆరు నెలలకు డీఏ ఇవ్వాలి.
- వైయస్ జగన్ హయాంలో ఐదేళ్లలో 10 డీఏలు ఇవ్వాల్సి ఉంటే.. 11 డీఏలు ఇచ్చారు. ఒకటి ఎక్కువే ఇచ్చారు. అధికారంలోకి రాగానే 27% ఐఆర్ ఇచ్చారు. కాలయాపన లేకుండా పీఆర్సీ వేశారు.
- ఉద్యోగులను వైయస్ జగన్ ప్రతి అడుగులో చేయి పట్టుకుని నడిపించారు. వారు సీపీఎస్‌తో ఇబ్బంది పడుతుంటే.. జీపీఎస్ విధానం తెచ్చారు. నేడు దానిని దేశం అంతా కాపీ కొడుతోంది.
- ఇప్పుడు వైయస్ జగన్ తెచ్చిన జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదు.
- చంద్రబాబు తాను అధికారంలోకి రాగానే ఐఆర్ అన్నారు. ఇంత వరకు రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు.
- మెరుగైన పీఆర్సీ అన్నారు. జగన్ హయాంలో వేసిన పీఆర్సీ ఛైర్మన్‌ను కూడా తీసేశారు. కొత్త వారిని కావాలని వేయడం లేదు.
- పోలీసులకు సరెండర్ లీవ్స్ 5 పెండింగ్. చంద్రబాబు సరెండర్ లీవ్‌ను స్ప్లిట్ చేస్తున్నాడు. వాయిదా పద్ధతి పెడుతున్నాడు.
- మరోవైపు 5 సరెండర్ లీవ్స్ పెండింగ్. 15 నెలలు టీఏలు పెండింగ్.
- ప్రతి నెలా ఒకటో తేదీ ఉద్యోగులకు జీతాలన్నాడు.. కానీ నేడు అసలు జీతాలు నెలలో ఎప్పుడొస్తాయో ఎవరికీ తెలీదు.
- జీపీఎఫ్, ఏపీ జీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవ్స్.. అన్నీ కలిపి రూ.35 వేల కోట్లు బాకీ.
- అయినా వాటి గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. ఎవరైనా అడిగితే కేసులు పెడుతున్నాడు.
- ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేసిన ఉద్యోగ సంఘాల నాయకుడు వెంకట్రామిరెడ్డిపై దొంగ కేసులు పెట్టి ఉద్యోగంలోంచి డిస్మిస్ చేశారు.
- అధిక పనిభారం, వేధింపులతో సచివాలయ ఉద్యోగులను చంపేస్తున్న చంద్రబాబు సర్కారు. ఎవరు ఏ వర్క్ ఇచ్చినా వారు చేయాల్సిందేనంటూ జీవో నెం.11ను జారీ.
- వాలంటీర్లు చేయాల్సిన పనులు కూడా వీరిపైనే పెట్టిన చంద్రబాబు
- వాహనాల పార్కింగ్, ఘాట్లు, మహిళా స్నానాల గదులు, టాయిలెట్లు, పిండ ప్రదానాల వద్ద డ్యూటీలు.
- ఒత్తిళ్లు, వేధింపులు తట్టుకోలేక ప్రాణాలు వదిలేస్తున్న సిబ్బంది
- ఈ రెండేళ్ల చంద్రబాబు పాలనలో 250 మందికి పైగా మృతి.




# జంగిల్ రాజ్‌లా రాష్ట్రాన్ని మార్చేసిన చంద్రబాబు

- రాష్ట్రాన్ని జంగిల్‌రాజ్‌లా మార్చేసిన చంద్రబాబు. గునపం పార్టీ.. గూండా రాజ్యంలో కొనసాగుతున్న రాజ్య హింస. అధికార దుర్వినియోగంతో రాజకీయ కక్ష సాధింపులు. రెడ్ బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్స్‌లతో శాంతిభద్రతలు కుదేలు.
- పోలీసు వ్యవస్థను గుప్పిట్లోకి పెట్టుకుని అన్యాయాలను ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు, అరెస్టులు, అన్యాయంగా జైళ్లకు.
- చంద్రబాబు పొలిటికల్ ఏజెంట్లలా మారిన కొందరు పోలీసులు.
- ఈ రెండేళ్ల కాలంలో 710 హత్యలు, ఇందులో 24 రాజకీయ హత్యలు. వందలకొద్దీ క్షతగాత్రులు.
- అధికారంలోకి రాగానే వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు, ఆస్తుల విధ్వంసం.
- ప్రతి జిల్లాలోనూ వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ హింస. గునపాలు, కత్తులు, బాకులతో స్వైర విహారం చేసిన టీడీపీ గూండాలు. బుల్డోజర్లతో ఆస్తుల విధ్వంసాలు. కళ్లు మూసుకున్న చట్టం, న్యాయం.
- ఇప్పటికే ఈ ఘటనల్లో బాధితులకు జరగని న్యాయం. ఫిర్యాదులు స్వీరించేవాళ్లు లేరు, దర్యాప్తు చేసేది లేదు. అంతా ఏకపక్షం. కనిపించని చట్టం, న్యాయం.
- ఐపీఎస్‌లపై కేసులు, సస్పెన్షన్లు. తప్పుడు కేసులతో వేధింపులు.
- బాబు వైఫల్యాలను, హామీలను నిలబెట్టుకోలేక పోవడాన్ని ప్రశ్నించ నీయకుండా వారిలో భయాన్ని నింపేందుకు దుర్మార్గపు చర్యలు.
- వందల కొద్దీ జర్నలిస్టులు, విశ్లేషకులు, మేధావులు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై తప్పుడు కేసులు, అరెస్టులు, జైళ్లపాలు.
- చట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేస్తూ, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా పోలీసు రాజ్యం.
- తన పరిపాలనా వైఫల్యాలు, ప్రజల అసంతృప్తిని బయటకు కనిపించనీయకుండా భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడులు.
- ట్వీట్ చేసినా, పోస్టు పెట్టినా, రీల్ చేసినా, షార్ట్ తయారు చేసినా, పాడ్ కాస్ట్ చేసినా, లైక్ చేసినా, షేర్‌చేసినా.. అన్నీ తప్పులుగానే చూపిస్తూ వారిపై అక్రమ కేసులు.
- వరుసగా రెండో ఏడాదికూడా వైయస్సార్సీపీ నేతలపై దాడులు. కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగిరమేష్ ఇళ్ల పై దాడులు. అంబటి, ఆయన కుటుంబ సభ్యులపై హత్యాయత్నం, గృహ దహనం, వాహనాల ధ్వంసం.
- వైయస్సార్‌సీపీకి చెందిన కీలక నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు, అరెస్టులు, అన్యాయంగా జైళ్లలో పెట్టిన చంద్రబాబు. వల్లభనేని వంశీ, జోగి రమేష్, నందిగం సురేష్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, అంబటి రాంబాబు, కాకాణి గోవర్థన్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పోసాని కృష్ణమురళి, గోరంట్ల మాధవ్, పినిపె శ్రీకాంత్, నిత్యానందరెడ్డి, మాజీ సీఎం సీపీఆర్వో పూడి శ్రీహరి తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

17. తప్పుడు కేసులు పెట్టి, సీనియర్ అధికారులపైనా కక్ష సాధింపులు. అవినీతి కేసులో తనను అరెస్టుచేసి జైల్లో పెట్టారని కక్ష పెట్టుకుని దారుణాలకు దిగిన చంద్రబాబు. వైయస్ జగన్ ఓఎస్ డీ కృష్ణమోహన్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ కె. ధనుంజయ్ రెడ్డిల అక్రమ అరెస్టు. ఫేక్ లిక్కర్ కేసులో వీరితో పాటు వికాట్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ, మాజీ సలహాదారు రాజ్ కసి రెడ్డిలను జైలుకు పంపారు.
18. రెండేళ్లు గడిచినా ఇప్పటికీ పదులకొద్దీ పోలీసు అధికారులను, పోలీసులను వి.ఆర్.కు పరిమితం చేసి వారిని వేధిస్తున్న చంద్రబాబు. పీఎస్ఆర్ ఆంజనేయులు (డీజీ ర్యాంకు అధికారి), పీవీ సునీల్ కుమార్ (డీజీ ర్యాంకు అధికారి), సంజయ్ (ఏడీజీ ర్యాంకు అధికారి), కాంతి రాణా టాటా (ఐజీ), విశాల్ గున్ని (డీఐజీ), ఐపీఎస్ రఘురామిరెడ్డి (ఐజీ), రిషాంత్ రెడ్డి (ఎస్పీ) జాషువా (ఎస్పీ), మరోకొందరు ఏఎస్పీలు, డీఎస్పీలు, ఇన్ స్పెక్టర్లు.. ఇతర పోలీసు అధికారులు కలిపి 160 మంది వీఆర్ లో ఉన్నారు.



# దళితులపై చంద్రబాబు దమనకాండ

- రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా వందలామంది దళితులపై హత్యాయత్నాలు, దాడులు జరుగుతూనే ఉన్నాయి. టీడీపీ గూండాలు హత్యలకు తెగబడుతూ తిరిగి బాధితులపైనే కేసులు పెడుతున్నారు.
- పల్నాడు జిల్లా పిన్నెల్లిలో వైయస్సార్ సీపీ దళిత కార్యకర్త సాల్మన్‌ను టీడీపీ కార్యకర్తలు హత్య చేశారు.
- విజయవాడ నడిబొడ్డున సామాజిక న్యాయ మహాశిల్పం అంబేద్కర్ విగ్రహంపై టీడీపీ నేతలు దాడి చేశారు.
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇలాఖా పిఠాపురంలో దళితులకు సాంఘిక బహిష్కరణతో అవమానించారు.
- డిప్యూటీ స్పీకర్ రఘురామ నియోజకవర్గం ఉండిలో దళితుల శ్మశానవాటికలో రోడ్డు నిర్మాణానికి యత్నించారు.
- ఆకివీడులో దళితులు నివాసం ఉండే ప్రాంతంలో ఉన్న ఓ ఆలయం వ్యవహారంలో రఘురామ వివాదాస్పదంగా ప్రవర్తించారు. దళితుల ఓట్లు తనకు అవసరం లేదంటూ రఘురామ అహంకారంతో మాట్లాడారు.
- ఏలూరులో పూటుగా తాగి దళిత మహిళలపై టీడీపీ కార్యకర్తలు లైంగిక దాడికి యత్నించారు.
- దళిత సర్పంచును కూటమి ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకురాలు క్రిష్ణమ్మ కలిసి కాళ్లదగ్గర నిల్చోబెట్టి అవమానించారు.
- దళిత ఐపీఎస్ లు పీవీ సునీల్ కుమార్, ఎన్.సంజయ్ లపై చంద్రబాబు సర్కారు కక్ష సాధింపులకు దిగింది. వారిని సస్పెండ్ చేసి వేధించింది. విజయ్ పాల్, జాషువా లాంటి వారిపైనా అక్రమ కేసులు బనాయించింది.

- వైయస్సార్ సీపీకి చెందిన దళిత నేతలు మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, మాజీ మంత్రి పినెపె విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ తదితరులపై అక్రమ కేసులు బనాయించారు.
- కర్నూలు జిల్లా ఆదోని మండలం నాగనాథహళ్లిలో ట్రాక్టర్ తో తొక్కించి దళిత మహిళ దారుణ హత్య. టీడీపీ నేతల దాష్టీకం.
- దళిత వైద్యుడు ఉమామహేశ్వరరావుపై చేయి చేసుకున్న జనసేన ఎమ్మెల్యే నానాజీ
- రాజమండ్రిలో దళిత యువకుడు సాగర్ ను లాకప్ లో అర్ధనగ్నంగా నిలబెట్టిన పోలీసులు.
- చచ్చేలా కొట్టి.. మూత్రం తాగించి.. బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై తిరుపతి జిల్లాలో దాష్టీకం. కులం పేరుతో దూషించొద్దన్నందుకు రాళ్లతో దాడి. చేతులు, కాళ్లు కట్టేసి ఒకటిన్నర రోజుల పాటు చిత్రహింసలు. ఫిర్యాదు తీసుకునేందుకు పోలీసుల నిరాకరణ.
- దళిత యువకులు ప్రమోద్, పోతులూరిలపై సీఐ దాష్టీకం. అరికాళ్ల పై లాఠీలతో కొట్టి గులకరాళ్ల పై నడిపించిన వైనం. తెల్లకాగితాలపై సంతకం పెట్టించుకుని ఎక్కడైనా చెబితే మళ్లీ ఇదే గతి పడుతుందని హెచ్చరిక. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో కీలకంగా ఉన్నారనే అక్కసు. టీడీపీ ఫ్లెక్సీలు తొలగించారన్న తప్పుడు ఫిర్యాదుతో రెచ్చిపోయిన సీఐ. బాపట్ల జిల్లా మార్టూరు మండలం దేగరమూడిలో ఘటన.

---

- అధికారం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కడం చంద్రబాబు నైజం. అందుకోసం దేనికైనా వెనుకాడని వైఖరి ఆయనది. వైయస్ రాజారెడ్డి, వివేకానందరెడ్డిల హత్యలు బాబు సీఎంగా ఉన్నప్పుడే జరిగాయి. వైయస్సార్ మరణమూ మిస్టరీనే..
- 1999 ఎన్నికలకు ముందు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రాజారెడ్డిని దారుణంగా చంపారు. కేవలం వైయస్ రాజశేఖరరెడ్డిని పులివెందులలో కట్టడి చేయాలనే ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. ఆ కేసులో దోషులను హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీడీపీ ఆఫీసులో దాచిపెట్టి జైలుకు పంపకుండా రక్షించింది టీడీపీ వాళ్లే.



## ఎవరిది గొడ్డలి పార్టీ?

- ఇప్పటికీ వైయస్సార్ మరణానికి సంబంధించి నివృత్తి కాని అంశాలు ఎన్నో ఉన్నాయి. వైయస్సార్ చనిపోక ముందు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 'నువ్వు అసెంబ్లీ సమావేశానికి ఎలా వస్తావో నేను చూస్తా' అని బాబు అన్న మాటలు ప్రజలందరికీ గుర్తున్నాయి. ఈ మాటలన్న 2-3 రోజులకు వైయస్సార్ హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు.
- వివేకాను హత్య చేశానంటూ.. లైవ్ టీవీ షోలలో చెలరేగిపోయి విచ్చలవిడిగా మాట్లాడిన వ్యక్తి దస్తగిరి.. జైల్లో ఉండాల్సిన వ్యక్తి ఇవాళ స్వేచ్ఛగా పోలీసుల వత్తాసుతో కారులో దర్జాగా తిరుగుతున్నాడు. పైగా చంద్రబాబు లాయర్.. దస్తగిరి లాయర్ కూడా సిద్ధార్థ్ లూథ్రానే.. వివేకా కేసుకు ఏ లింకూ లేకుంటే దస్తగిరిని రక్షించడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు?
- చంద్రబాబు బావమరిది, వియ్యంకుడైన బాలకృష్ణ గన్ తో నిర్మాత బెల్లంకొండ సురేష్, ఒక సిద్ధాంతిపై కాల్పులు జరిపారు. ఆ తర్వాత సాక్షులు ఉండకూడదన్న ఆలోచనతో ఇంట్లోని వాచ్ మెన్‌ను ఘటన జరిగిన కొద్ది రోజులకే బండరాయితో కొట్టి చంపేశారు. ఈ కేసుల్లో బాలకృష్ణకు ఎటువంటి శిక్ష పడకపోగా.. మూడోసారి ఎమ్మెల్యేగా ఆయన చట్టసభలో కూర్చుంటున్నారు.
- ఎన్టీఆర్ కుమారుడు హరికృష్ణ యాక్సిడెంట్‌లో చనిపోతే.. ఇంట్లో శవాన్ని పెట్టుకొని తనతో పొత్తుల కోసం చంద్రబాబు మాట్లాడారని కేటీఆర్ స్వయంగా వెల్లడించారు.
- తనకు పిల్లనిచ్చిన సొంత మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి సీఎం కుర్చీని, పార్టీని, చివరికి గుర్తును కూడా లాక్కున్న చంద్రబాబు ఆయనపై ఎమ్మెల్యేలతో చెప్పులు వేయించారు. మనస్తాపంతో ఎన్టీఆర్ మరణించడానికి బాబు కారణమని ప్రజలందరికీ తెలుసు.
- వంగవీటి రంగా ఒక టైగర్.. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిరాహారదీక్ష చేస్తుంటే.. అర్ధరాత్రి..నరికి చంపారు. అప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది.. చంద్రబాబు కీ రోల్. ఈ ఘటనలో వేళ్లన్నీ కూడా చంద్రబాబువైపే చూపిస్తాయి. హరిరామజోగయ్య అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి, చంద్రబాబు సహచరుడు. ఆయన ఒక పుస్తకం రాశారు..రంగాగారి హత్యలో చంద్రబాబు పాత్ర ఎంత బలంగా ఉందో అని.. వంగవీటి రంగా హత్య కేసులో ఒక ప్రధాన నిందితుడు వెలగపూడి రామకృష్ణ.. ఇప్పుడు టీడీపీ ఎమ్మెల్యే..
- 1984.. జనవరిలో గుంటూరులో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సభ జరుగుతుండగా మల్లెల బాబ్జీ నాటి సీఎం ఎన్టీఆర్ పై హత్యాయత్నం చేశాడు. ఏడాది జైలు శిక్ష అనుభవించిన మల్లెల బాబ్జీ తర్వాత ఒక లాడ్జిలో శవంగా మారాడు. ఆయన జేబులో ఒక లెటర్ దొరికింది. అందులో.. తనకు రూ.3 లక్షలు ఇస్తామని చెప్పి.. చివరికి రూ.30 వేలే ఇచ్చారని సారాంశం. అసలు ఎన్టీఆర్ మీద దాడి చేయడానికే డబ్బులు ఇచ్చారా? అది నిజమైతే ఇచ్చిందెవరు? అన్నదానిపై దర్యాప్తు లేదు. ఈ కేసులో వేళ్లన్నీ కూడా చంద్రబాబు వైపే చూపించాయి.
- పింగళి దశరథరామ్.. ఈయన ఒక జర్నలిస్ట్.. విజయవాడలో ఎన్ కౌంటర్ అనే పత్రికను పెట్టి టీడీపీ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తుంటే.. ఆయన హైదరాబాద్ నుంచి బస్సు దిగి రిక్షాలో వెళుతుంటే.. కత్తులతో దాడి చేసి దారుణంగా చంపారు. ఈ ఘటనలో వేళ్లన్నీ కూడా చంద్రబాబు వైపే చూపించాయి.
- చంద్రబాబు తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు.. ఏకంగా పుస్తకమే రాశారు. అనేక టీవీల్లో ఇంటర్వ్యూలు ఇచ్చారు. ధర్నాలు, ఆందోళనల సమయంలో బస్సులు తగలబెట్టాలని చంద్రబాబు పార్టీ క్యాడర్ కు చెప్పేవాడని.. బస్సులు తగలబెట్టకపోతే అవి ధర్నాలు కావని చంద్రబాబు భావించేవారని దగ్గుబాటి పేర్కొన్నారు.
- ఈ రెండేళ్లలో 21 రాజకీయ హత్యలు జరిగాయి.
- 2024 జూలై 24న వినుకొండలో వైఎస్సార్‌సీపీ నేత రషీద్‌ను టీడీపీ నేత నడిరోడ్డుపై నరికి చంపారు.

- శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు, రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో వైఎస్సార్ సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య (56) టీడీపీ కార్యకర్తలు, పరిటాల బంధువుల దాడిలో గాయపడి చికిత్స పొందుతూ మృతి.
- 2024 ఆగస్ట్ 4న నంద్యాల జిల్లా మహానంది మండలం సీతారామపురంలో వైయస్సార్ సీపీ సానుభూతిపరుడు పెద్ద సుబ్బారాయుడు ఇంటిపై అర్ధరాత్రి టీడీపీ నేత బుడ్డా శ్రీనివాసరెడ్డి 30 మంది అనుచరులతో వచ్చి దాడికి పాల్పడ్డారు. పోలీసులు చూస్తుండగానే హత్యకు తెగబడ్డారు.
- 2024 జూన్ 6న గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వరగాని గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త ముళ్లపూడి హరిప్రసాద్ ఉరఫ్ నాని(23)ని టీడీపీకి చెందినవారు హత్య చేశారు.
- 2024 జూన్ 10న పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైయస్సార్ సీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావును గ్రామం విడిచిపెట్టిపోవాలని పోలీసులు, టీడీపీ నేతలు వేధించడంతో ఆత్మహత్య చేసుకున్నాడు.
- 2024 జూలై 3న అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని గోల్లాపురంలో వైఎస్సార్ సీపీ నాయకుడు సతీష్ పై టీడీపీ నాయకులు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన సతీష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.
- 2024 ఆగస్ట్ 8న శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఫరీదుపేటకు చెందిన వైయస్సార్ సీపీ కార్యకర్త కూన ప్రసాద్ (26) టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడి మృతి చెందాడు.
- 2024 అక్టోబర్ 5వ తేదీన రాత్రి బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం దాసరి వారి పాలెంలో వైయస్సార్ సీపీ కార్యకర్త నున్న భూషయ్య(47) పై సరివి బాదులతో దాడి చేసి టీడీపీ కార్యకర్తలు హత్య చేశారు.
- 2025 ఏప్రిల్ 29న పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నాగాయగుంట, పోలినాయుడు చెరువు గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త పెద్ద రఫీ (36)ని టీడీపీ కార్యకర్తలు హత్య చేశారు.
- 2025 జూన్ 5 కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామంలో మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్ సీపీ నాయకుడు రమేష్ నాయుడు (45) బైక్ పై వెళ్తుండగా దాడి చేసి హత్య చేశారు.
- 2025 జూలై 11న శ్రీకాకుళం జిల్లా ఫరీదుపేటలో వైయస్సార్ సీపీ ఉప సర్పంచ్ సత్తారు గోపి(35)ను టీడీపీ కార్యకర్తలు హత్య చేశారు.
- 2026 జనవరి 16న పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లిలో వైఎస్సార్ సీపీ కార్యకర్త మందా సాల్మన్ (65)పై టీడీపీ గూండాలు ఇనుప రాడ్లతో దాడి చేశారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.
- కడపలో వైయస్సార్ సీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్యకు గురైతే.. ఆ కేసును పూర్తిగా ట్విస్ట్ చేసి వైయస్సార్ సీపీపైనే బురద జల్లేందుకు వాడుతున్నారు. మృతుడు దస్తగిరి భార్య బయటకొచ్చి జరిగిన విషయమంతా చెప్పి బాధ పడుతున్నా, వైయస్సార్ సీపీ వారిపైనే వాళ్ల మీదే అక్రమ కేసులు బనాయించారు.



## మహిళలు, చిన్నారులకు రక్షణ కరువు

- రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, చిన్నారులకు భద్రత, రక్షణ కరువు.
- మహిళల, చిన్నారుల భద్రతలో కీలక పాత్ర పోషించిన, జగనన్న తీసుకు వచ్చిన దిశ కార్యక్రమాన్ని ఉద్దేశ పూర్వకంగా రద్దుచేసిన చంద్రబాబు ప్రభుత్వం. మహిళలపై హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులతో రెచ్చిపోయిన మృగాళ్లు, టీడీపీ నేతలు.
- మహిళల, చిన్నారుల రక్షణ కోసం వైయస్ జగన్ ప్రభుత్వం దిశ కార్యక్రమాన్ని అమలు చేసింది. దిశ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. రాష్ట్రంలో 1.17 కోట్ల మందికి పైగా మహిళలు తమ ఫోన్లలో దిశ యాప్ డౌన్ లోడ్ చేసుకున్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వారు ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కినా.. లేదా తమ ఫోన్ ను గట్టిగా షేక్ చేసినా పోలీసులకు సమాచారం వెళ్లిపోయేది. వారు నిమిషాల్లో అక్కడికి చేరుకుని రక్షించేవారు. దిశ కోసం ప్రత్యేక వాహనాలు, సిబ్బంది, పోలీసులను ఏర్పాటు చేశారు. ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేయడంతో మహిళలకు సంబంధించిన కేసులు వేగంగా పరిష్కారమయ్యేవి. ఎటువంటి జాప్యం లేకుండా దోషులకు శిక్ష పడేది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఈ వ్యవస్థ మొత్తాన్ని రద్దు చేశారు. ప్రస్తుతం హిళలు, చిన్నారులు బయటికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి.
- కేజీబీవీ మహిళా ప్రిన్సిపాల్‌పై లైంగిక వేధింపులకు దిగిన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్. నో కేస్.
- ఒక మహిళ పై దారుణమైన లైంగిక దాడికి పాల్పడ్డ సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం. పంచాయితీతో కేసును మూసివేయించిన వైనం.
- రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అత్యాచారం చేసి, తర్వాత మోసంచేశాడని ప్రభుత్వ మహిళా ఉద్యోగిని నేరుగా ఫిర్యాదు చేస్తే, పట్టించుకోని చంద్రబాబు. ఇప్పటికీ న్యాయంకోసం ఎదురుచూస్తున్న బాధితురాలు. తిరిగి బాధితురాలిపైనే కేసు పెట్టిన పోలీసులు. నడిరోడ్డుపైన బాధితురాలిపై దాడికి దిగిన జనసేన నాయకులు. చోద్యం చూసిన పోలీసులు.
- మహిళా ఉద్యోగిమీద లైంగిక వేధింపులకు పాల్పడ్డ మంత్రి సంధ్యారాణి పీఏ. కేసు నమోదు చేయకపోగా, తిరిగి బాధితురాలిపైనే కేసుపెట్టి జైలుకు పంపారు.
- మహిళలతో అసభ్యంగా వీడియోకాల్స్ చేస్తూ పట్టుబడ్డ గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్. నో కేస్.
- బి.ఆర్.నాయుడు తనను మోసం చేశాడంటూ, టీటీడీ ఛైర్మన్ పదవి ఇవ్వొద్దని లేఖరాసినా, బుట్ట దాఖలు చేసిన చంద్రబాబు. ఆ తర్వాత లేఖ బయటకు వచ్చినా, వీడియోలు ప్రజలముందుకు వచ్చినా బి.ఆర్.నాయుడి చేత రాజీనామా చేయించని చంద్రబాబు. టీటీడీకి, తిరుమల పవిత్రతకు ఈ రూపంలో మరో కళంకం తీసుకు వచ్చిన చంద్రబాబు.
- 06.2024: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట హోంమంత్రి అనిత ఇలాకా కోటపురట్లలో ఇద్దరు మహిళల దుస్తులు చింపి, జుట్టు పట్టుకుని ఈడ్చి కొట్టిన టీడీపీ నాయకులు. టీడీపీ నేతలు స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించగా అడ్డుకున్నందుకు వరలక్ష్మి, లక్ష్మి అనే మహిళలపై దాష్టీకం.
- 07.07.2024: నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామంలో తొమ్మిదేళ్ల గిరిజన బాలికపై ముగ్గురు మైనర్ల అత్యాచారం, ఆపై హత్య.



# హిందూ ధర్మంపై చంద్రబాబు దాడి


- ఆలయాలకు రక్షణ కరువు, గుడులు, దేవతా విగ్రహాలు ధ్వంసం
- అటవీ భూమి పేరుతో కడప జిల్లాలోని కాశినాయుని జ్యోతి క్షేత్రంలో సత్రాల కూల్చివేత. పవన్‌కళ్యాణ్‌కు సంబంధించిన అటవీశాఖ అధికారులే దీన్ని కూల్చేశారు.
- తిరుమలలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీలో తొక్కిసలాట.. ఆరుగురి దుర్మరణం..
- 2025 మేలో సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి
- 2025 నవంబరులో కాశీబుగ్గ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది భక్తులు మృతి
- శ్రీకూర్మంలో తాబేళ్లు మృతి,
- తిరుమల గోశాలలో 100కు పైగా గోవుల మృతి
- శ్రీరామతీర్థంలో రాముడి విగ్రహం తల నరికిన వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5 లక్షల చెక్ అందించిన టీడీపీ నేతలు
- తిరుచానూరులో వారాహి అమ్మవారి ఆలయాన్ని కూల్చి, అమ్మవారి విగ్రహం, శివలింగం ధ్వంసం చేసిన దుండగులు
- తిరుచానూరులో నాగాలమ్మ ఆలయం కూల్చివేత.
- శ్రైశైల క్షేత్రంలో భక్తులపై దాడి.. అసాంఘిక కార్యకలాలు.. మద్యం బాటిళ్లు, సిగరెట్లు, ఖైనీ, గుట్కా విక్రయాలు.. వినియోగం
- 2026 జనవరిలో తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ రాజ గోపురం ఎక్కిన తాగుబోతు బెదిరింపులు.
- విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గగుడిలో శ్రీ చక్ర నవావరణార్చన పూజకు వినియోగించే పాలలో పురుగులు.
- రెండేళ్లలో 100 ఆలయాల్లో 300 కిలోల బంగారు ఆభరణాలు చోరీ.
- కాశీబుగ్గ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆభరణాలు చోరీ
- శ్రీకాళహస్తిలో వెండి నాగపడగలు అమ్ముకుంటున్న టీడీపీ నేతలు
- యనమలకుదురు రామలింగేశ్వరస్వామి గుడిలో కానుకలు స్వాహా
- తిరుమల లడ్డూలో ఎటువంటి కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన సీబీఐ సిట్ వెల్లడించినా.. దుష్ప్రచారాలు కొనసాగిస్తున్న చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్
- పరకామణిలో చోరీ వ్యవహారంలోనూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు.
- గుడివాడలో కళ్యాణ వెంకటేశ్వరస్వామి కిరీటాన్ని తాకట్టు పెట్టిన ట్రస్టుబోర్డు సభ్యులు.



# స్కాములు, దోపిడీలు, అధికార దుర్వినియోగం

- రాష్ట్రవ్యాప్తంగా ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, మైన్స్, లిక్కర్ మాఫియా.
- మద్యం షాపులన్నింటినీ ప్రైవేటుకు అప్పగించి.. వాటిని టీడీపీ, జనసేన నేతలకు కట్టబెట్టిన చంద్రబాబు. వాటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు చిల్లు.. పచ్చ బాబుల జేబులు నింపుతున్న చంద్రబాబు.
- మరోవైపు టీడీపీ నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీలతో తయారవుతున్న నకిలీ మద్యాన్ని దుకాణాల్లో విక్రయిస్తూ వేల కోట్లు కొల్లగొడుతున్న వైనం
- చంద్రబాబు సహకారంతో నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీలు నడిపిన టీడీపీ నాయకులు. ప్రతి ఐదు బాటిళ్లలో ఒకటి కల్తీ లిక్కర్ బాటిలే. ఈకేసులను విచారించకుండా తొక్కిపెట్టి, వైయస్సార్‌సీపీకి చెందిన జోగి రమేష్‌ను ఇరికించి డైవర్ట్ చేసిన చంద్రబాబు.
- కల్తీ లిక్కర్ ఫ్యాక్టరీ పెట్టి, అక్రమ వ్యాపారం చేసిన కేసులో తన పార్టీకి చెందిన తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి సహా మరికొంతమందిని కనీసం అరెస్టు చేయని చంద్రబాబు.
- అమరావతి పేరుతో దారుణమైన దోపిడీ. కొత్త సెక్రటేరియట్‌కోసం కడుతున్న ఐదు బిల్డింగుల కోసం, కొత్త అసెంబ్లీ, హైకోర్టుల కోసం ఇప్పటికే రూ.14,092 కోట్లు. సెక్రటేరియట్‌కు చదరపు అడుగుకు ఇప్పటికే రూ.20వేలకు పైగా ఖర్చు చేస్తూ భారీ అవినీతి. బెంగుళూరు, హైదరాబాద్‌ల్లో చదరపు అడుగుకు కేవలం రూ.4,500 ఖర్చు మాత్రమే.
- కొత్త సచివాలయంలో కడుతున్న 5 బిల్డింగుల అద్దాలకోసమే అద్దాలకు రూ. 2,540 కోట్లు.
- అమరావతిలో 2019కు ముందు ఏకంపెనీలకు ఏ పనులైతే ఇచ్చారో, మళ్లీ అవే కంపెనీలకు అవే పనులు. పైగా ఎక్సెస్ రేట్లకు.
- అంచనాలు పెంచి మొబిలైజేషన్ అడ్వాన్స్ కింద 10% కాంట్రాక్ట్ కంపెనీలకు ఇవ్వడం, అందులో కమీషన్ల కింద 8% తీసుకోవడం.
- రైతుల నుంచి తీసుకున్న 50 వేల ఎకరాలకే దిక్కులేదు. ఇప్పుడు స్కాముల కోసం మళ్లీ 50వేల ఎకరాలు. కొత్తగా తీసుకుంటున్న 50 వేల ఎకరాల్లో భారీగా చంద్రబాబు బంధువులు, నాయకులు భూముల కొనుగోలు. ఇక్కడే ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయం అంటూ చంద్రబాబు ప్రకటనలు.
- ఈ లక్ష ఎకరాల్లో కనీస సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి. అంత స్తోమత రాష్ట్రానికి లేకపోయినా కేవలం స్కాముల కోసమే ముందుకు సాగుతున్న చంద్రబాబు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు (మావిగన్) ప్రతిపాదనకు జనం మద్దతు ఉన్నా ఉద్దేశ పూర్వకంగా విస్మరిస్తున్న చంద్రబాబు.
- అమరావతిలో వందల కోట్ల అవినీతి డబ్బుతో చంద్రబాబు రాజ్ మహల్ నిర్మాణం. ఇంటికి సమీపంలో భూమిని గ్రీన్ జోన్ గా ప్రకటించిన బాబు ప్రభుత్వం.
- అమరావతి కమర్షియల్ ప్లాట్ల కేటాయింపు లాటరీలో అక్రమాలు. ఏబీఎన్ రాధాకృష్ణ కుమారుడు, కుమార్తె, బెజవాడ రామకృష్ణ, బలుసు శ్రీనివాసరావు, అశ్వినీదత్‌లకు విలువైన ప్రాంతాల్లో ప్లాట్ల కేటాయింపు. రైతులకు చెరువుల్లో, వాగుల్లో, వంకల్లో ప్లాటు.
- చంద్రబాబు సన్నిహితుడు అశ్వినీదత్‌కు మూడు రోడ్ల కూడలిలో 17,580 గజాల వాణిజ్య ప్లాటు.దీనికి సమీపంలో వేయి గజాల చొప్పున ఒకేచోట 38 ప్లాట్లు. మరో 150 గజాల నివాస ప్లాటు.
- బలుసు శ్రీనివాసరావుకు అమృత యూనివర్సిటీకి ఎదురుగా 3,660 గజాల వాణిజ్య ప్లాట్.. దానికి సమీపంలోనే 14,640 గజాల నివాస ప్లాట్ కేటాయింపు.

- గత జగన్ ప్రభుత్వం శ్రీవాణి ట్రస్ట్ ను పారదర్శకంగా నిర్వహిస్తే.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక దళారులు, ట్రావెల్ ఏజెన్సీలతో కలసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కుంభకోణం.
- రూ.10 వేలు విలువచేసే టికెట్లను సంపాదించి వాటిని భక్తులకు రూ.13,500 నుంచి రూ.15 వేల వరకు విక్రయిస్తున్నారు.
- టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు చెందిన ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ బ్యాంకు రుణాలు తీసుకుని ఈ - స్టాంప్ డ్యూటీ చెల్లింపుల్లో భారీ కుంభకోణానికి పాల్పడింది
- తిరుమల లడ్డూ వ్యవహారంపై తప్పుడు ప్రచారం నడిపి ఆముసుగులో హెరిటేజ్ ప్లాంట్ ఇందాపూర్ పేరుతో అధిక ధరకు తిరుమల నెయ్యి. భారీగా అవినీతి. భాగోతం బట్టబయలవడంతో వెబ్ సైట్ లో కో మాన్యుఫ్యాక్చరర్ గా ఇందాపూర్ మార్పు.
- చంద్రబాబు న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తూ.. వరుసగా తనపై నమోదైన కేసులను తొలగించుకుంటున్నారు. స్కిల్ స్కామ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, అసైన్ ల్యాండ్స్ స్కామ్, ఫైబర్ నెట్ స్కామ్, ఇసుక, మద్యం స్కాములు.. ప్రతి కేసులోనూ చంద్రబాబు పాత్రపై స్పష్టమైన ఆధారాలను గతంలో సీఐడీ సేకరించింది. చంద్రబాబుపై నమోదైన కేసుల్లో స్కిల్ స్కాం, లిక్కర్ స్కాం, ఫైబర్ నెట్ కుంభకోణం, ఇసుక, ఇన్నర్ రింగ్ రోడ్డు, అసైన్డ్ స్కిల్ స్కాం, అంగళ్లు కేసు ప్రధానమైనవి. వీటిలో స్కిల్, లిక్కర్, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు కేసులను ఆయన మూసివేయించుకున్నారు. రూ.371 కోట్ల నిధుల దుర్వినియోగానికి సంబంధించి నమోదైన స్కిల్ స్కాము కేసులోనే చంద్రబాబు 53 రోజులు రాజమహేంద్రవరం జైల్లో ఉన్నారు. చంద్రబాబు, లోకేష్, నారాయణలపై నమోదైన ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ ఆర్) కేసును మూసివేయించుకున్నారు.




## పారిశ్రామిక రంగం కుదేలు.. వ్యాపారవేత్తల పరారు

- పరిశ్రమల స్థాపనలో కొనసాగుతున్న క్రెడిట్ చోరీలు. అదానీ డేటా సెంటర్, గ్రీన్ ఎనర్జీ, ఎన్టీపీసీ, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు..తదితర వాటిని వైయస్సార్‌సీపీ తీసుకు వస్తే వాటిని తనఖాతాలో వేసుకుంటూ, తానే తెచ్చినట్టుగా క్రెడిట్ చోరీకి పాల్పడుతున్న చంద్రబాబు.
- పరిశ్రమల పేరుతో విశాఖపట్నం సహా రాష్ట్రంలోని విలువైన ప్రాంతాల్లో భూములను ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా కేవలం రూపాయికే విక్రయిస్తున్న చంద్రబాబు.
- లీజులు పద్ధతులు కాకుండా, సేల్ డీడ్ ప్రాతిపదికన విలువైన భూములను అప్పనంగా తన బినామీలకు కట్టబెడుతున్న చంద్రబాబు.
- కంపెనీలకకు టర్నోవర్ ఉండదు, వ్యాపార అనుభవం ఉండదు, కార్యకలాపాలు లేకుండానే, రోజుల కిందట పుట్టిన కంపెనీలకే వందల, వేల కోట్ల విలువైన భూములు అప్పనంగా ఇచ్చేయడమే కాకుండా ప్రోత్సాహకాల పేరుతో దోచిపెడుతున్న చంద్రబాబు.
- పారిశ్రామిక రంగం అంటేనే ప్రజల ఆస్తుల దోపిడీ అన్నట్టుగా పరిస్థితులను తయారుచేసిన చంద్రబాబు.
- ఇదివరకే నడుస్తున్న, కొత్తగా పెడుతున్న కంపెనీలపైనా రెడ్ బుక్ రాజ్యాంగం. భరించలేక తాము కంపెనీలు పెట్టలేమంటూ కేటాయించిన భూములను కూడా రద్దు చేసుకుని రాష్ట్రాన్ని వదిలివెళ్లిపోయిన కోకోకోలా, జిన్‌ఫ్రా, ఆజాద్ మొబిలిటీ, జూపిటర్ రెన్యువల్ ఎనర్జీ, నాల్కో, మిథానీ, ఇండియా సిమెంట్స్.
- చంద్రబాబు పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 3,041 ఎంఎస్ఎంఈలు మూత.. ఉపాధి కోల్పోయిన 39,327 మంది
- రాయితీల కోసం రోడ్డెక్కిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు
- ఒక క్యారెక్టర్ ఆర్టిస్టును అడ్డంపెట్టుకుని ప్రముఖ ఇండస్ట్రియలిస్టు సజ్జన్ జిందాల్‌పై తప్పుడు కేసులు. ఫలితంగా కడప స్టీల్‌ప్లాంట్‌కు గండికొట్టిన చంద్రబాబు.
- శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ యూబీ బీర్ల ఫ్యాక్టరీపై దాడులు చేయించిన కూటమి ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వర్రావు. నెలకు కోటిన్నర కమిషన్ ఇవ్వాలని డిమాండ్.
- రాష్ట్రవ్యాప్తంగా పలు కంపెనీలపై దాడులు, దౌర్జన్యాలు. కాంట్రాక్టుల కోసం తాడిపత్రిలో ప్రఖ్యాత అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీపై దాడులు చేయించిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి.
- తాడిపత్రిలోనే ఎల్ అండ్ టీ సిమెంట్ పరిశ్రమకు జేసీ. ప్రభాకర్‌రెడ్డి బెదిరింపులు.
- గండికోట రిజర్వాయర్ మీద అదానీ హైడ్రో పవర్ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుపై ఆదినారాయణ రెడ్డి వెళ్లి తన అనుచరులతో విధ్వంసం.
- జాతీయ రహదారుల పనులకోసం ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గాల మధ్య దాడులు, ప్రతిదాడులు.
- కాంట్రాక్టు ఇవ్వలేదని, కమీషన్లు ఇవ్వలేదని 40-50 రోజులపాటు పల్నాడు జిల్లాలో భవ్య, చెట్టినాడ్ సిమెంట్స్ ఫ్యాక్టరీలను మూతవేయించిన టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు.
- రామాయపట్నం పోర్టు నిర్మాణానికి కమీషన్లు ఇవ్వాలని మెటీరియల్ సరఫరాను అడ్డుకున్న కందుకూరు టీడీపీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు.
- నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ డీజీ, సిబ్బందిపై ఎమ్మెల్యే సోమిరెడ్డి దాడి.
- మై హోం సిమెంట్స్‌పై కక్ష గట్టి, ఉత్పత్తి జరగనీయకుండా ఆంక్షలు.
- కక్ష కొద్దీ దాల్మియా సిమెంట్‌కు చెందిన రూ.793 కోట్ల విలువైన భూములను జప్తు చేసిన చంద్రబాబు.
- కాకినాడ పోర్టుకు చెందిన కేవీరావుతో తప్పుడు ఫిర్యాదు ఇప్పించి, అరబిందోపై తప్పుడు కేసులు పెట్టిన చంద్రబాబు.
- యూరప్‌కు చెందిన అంతర్జాతీయ సిమెంటు కంపెనీ వికాట్ హోల్ టైం డైరెక్టర్ గోవిందప్ప బాలాజీని అక్రమ లిక్కర్ కేసు వ్యవహారంలో ఇరికించి, అరెస్టు చేసి జైల్లో పెట్టారు.
- కియా పరిశ్రమపై దాడులు చేసిన మంత్రి సవిత అనుచరులు.
- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే అఖిలప్రియ అనుచరులు SAEL సోలార్ ప్లాంట్ యజమానిపై దౌర్జన్యం చేశారు.
- అనంతపురం జిల్లా గుత్తిలో కూడా సోలార్ ప్లాంట్ అధికారులపై టీడీపీ నేతలు దాడులు చేశారు.



## పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల ప్రైవేటుపరం

- వైయస్ జగన్ హయాంలో రాష్ట్రంలో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి తీరప్రాంత అభివృద్ధికి భారీ ప్రణాళికలు అమలు చేస్తే వాటిని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది.
- రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 65 శాతంపైనే పూర్తయ్యాయి. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ 90 శాతం పూర్తయింది. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీకి కట్టబెట్టేందుకు పావులు కదుపుతున్నారు.
- ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అనుమతులు, బ్యాంకు రుణాలు, నిధుల సమీకరణ అన్నీ జగన్ ప్రభుత్వమే పూర్తి చేసింది.
- అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం పోర్టుల పనులను వేగంగా పూర్తి చేయకుండా నత్తనడకన సాగిస్తోంది.
- ఇప్పటికే పని చేస్తున్న సంస్థలను పక్కనబెట్టి పోర్టులను ప్రైవేటు కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారు.
- మత్స్యకారుల ఉపాధి, తీరప్రాంత అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం నిర్మించిన హార్బర్లను ప్రైవేటీకరించడం ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకం. చంద్రబాబు తన సొంత ఆస్తులు అన్నట్లుగా ప్రైవేటువారికి అప్పగించే ప్రయత్నం చేయడం మత్స్యకారులకు ద్రోహం చేయడమే.
- వైయస్ జగన్‌కు పేరు వస్తుందనే రాజకీయ కక్షతోనే పోర్టుల పనులు ఆలస్యం చేస్తున్నారు.



## అడ్డగోలుగా భూ పందేరాలు..

- టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి రెండు కంపెనీలను చూపించి విశాఖలో భూ పందేరం చేస్తున్నారు. విశాఖ కాపులుప్పాడలో ఎకరా 99 పైసల చొప్పున 22.19 ఎకరాలను కాగ్నిజెంట్ కు కేటాయించారు.
- విశాఖలో టీసీఎస్ కు హిల్-3లో రూపాయికే 21.76 ఎకరాలు.
- విశాఖ ఎండాడ కొండపై ఇన్ఫోసిస్ కు రూ.1,000 కోట్లకుపైగా విలువైన 20 ఎకరాలు 99 పైసలకే కేటాయించారు.
- విశాఖపట్నంలో దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన 13.74 ఎకరాల భూమిని లులుకు 99 ఏళ్ల లీజుకు కట్టబెట్టేశారు. ఎలాంటి టెండర్, ఆక్షన్ లేకుండా కేవలం కంపెనీ లెటర్ ఆధారంగా ఇచ్చేశారు.
- విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన 60 ఎకరాలను ఊరూ పేరూ లేని ఉర్సా క్లస్టర్స్ కు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. కేవలం రూ.10 లక్షల క్యాపిటల్ తో 2025 ఫిబ్రవరిలో ఈ కంపెనీ హైదరాబాద్ లో పెడితే ఏప్రిల్‌లోనే భూములు కట్టబెట్టడానికి సిద్ధమయ్యారు. వ్యతిరేకత రావడంతో తోకముడిచారు.
- రియల్ ఎస్టేట్ కంపెనీలు సత్వా డెవలపర్స్, కపిల్ చిట్ ఫండ్స్ కు చెందిన బీవీఎం ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్ లాంటి కంపెనీలు బెంగళూరు, పుణె, హైదరాబాద్ లాంటి నగరాల్లో వందల కోట్లు వెచ్చించి భూములు కొని బిజినెస్ చేస్తాయి. వీటికి దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన భూమిని ఎలాంటి వేలం లేకుండా, పోటీ లేకుండా అప్పగించేశారు. ప్రభుత్వానికి రూపాయి వాటా లేదు.
- ఒకవైపున అలా భూములు ఇవ్వడమే కాకుండా, మరోవైపు ల్యాండ్ యూసేజ్‌లో వాళ్లు బిల్డింగ్‌లు కడితే, చదరపు అడుగుకు రూ.2 వేలు ప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుందట! ఎంత అవినీతి!
- రహేజాకు విశాఖపట్నం మధురవాడలోని ఐటీ హిల్ నంబర్ 3లో 27.10 ఎకరాలు 99 పైసలకే కట్టబెట్టారు. అక్కడ ఎకరా రూ.50కోట్లు ఉంటుంది. అదే వైయస్సార్ సీపీ హయాంలో అదే రహేజా కంపెనీ.. విశాఖపట్నంలో ఇనార్బిట్ మాల్, ఐటీ అండ్ కన్వెన్షన్ స్పేస్ అభివృద్ధి కోసం 17 ఎకరాల పోర్టు భూమి BOT (బీవోటీ) పద్ధతిలో తీసుకుని రూ.125 కోట్లు పోర్టు ట్రస్టుకు ఎదురు చెల్లించింది.
- విశాఖలో అడ్వాన్స్‌డ్ సిస్టం ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ లిమిటెడ్ కి 30 ఎకరాలను రూపాయి ప్యాకేజీకే ఇచ్చేశారు.
- ఉర్సాలాగే ఇండి చిప్ అనే ఒక కంపెనీ కేవలం జనవరి 2, 2025న ఈ కంపెనీని ఏర్పాటు చేస్తే, ఏర్పాటు చేసిన 10 రోజులకే ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రూ.కోటి మూలధనం ఉన్న కంపెనీ రూ.22,976 కోట్లు పెట్టుబడి పెడుతుందట, దాని కోసం ఓర్వకల్లులో ఎకరా రూ.10 లక్షలకే 150 ఎకరాలు కట్టబెట్టడానికి సిద్ధమయ్యారు.
- పవన్ కల్యాణ్ సినిమా నిర్మాణ పార్ట్ నర్ టీజీ విశ్వప్రసాద్ కంపెనీకి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఈ మొబిలిటీ పార్కు గా అభివృద్ధి చేసేందుకు వేల కోట్ల విలువైన 1,200 ఎకరాలను కేటాయించారు. రూ.2,100 కోట్ల పెట్టుబడులు పెట్టే ఆర్థిక స్థితి పీపుల్ గ్రూప్ కు లేదు.
- ప్రభుత్వ ముఖ్య నేతకు అత్యంత సన్నిహితుడు, ఓ బినామీ మంత్రికి లబ్ధి చేకూర్చేందుకు తిరుపతి వన్ ప్రాజెక్టు పేరుతో రెండు రియల్ ఎస్టేట్ సంస్థలకు ఏకంగా రూ.వెయ్యి కోట్లకు పైగా విలువైన 22 ఎకరాలను రూ.90 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతోంది.
- విజయనగరం జిల్లా భోగాపురం మండలం కంతేరు పరిధిలో అవని బ్రాండ్ పేరుతో 5 స్టార్ హోటల్ నిర్మించేందుకు సన్ రే గ్రీన్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ కు అత్యంత విలువైన భూమిని ధారాదత్తం చేస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో రూ.36 కోట్ల నుంచి రూ.54 కోట్ల భూమిని రూ.3.5 కోట్లకు కట్టబెట్టడానికి సిద్ధమైంది.
- విశాఖలో రూ.15 కోట్ల విలువైన ఏపీహెచ్‌బీ భూమి 50 సెంట్లు, ప్రభుత్వ భూమి 24 సెంట్లు ఆంధ్రజ్యోతికి కేటాయించారు. ఏపీహెచ్‌బీకి భూమార్పిడి కింద మరో చోట 64 సెంట్లు ఇచ్చారు.
- విశాఖలో రూ.5 వేల కోట్లకుగాపై విలువైన ప్రభుత్వ భూమిని గీతం వర్సిటీకి అడ్డగోలుగా కట్టబెట్టారు. బాలకృష్ణ చిన్నల్లుడు, నారా లోకేష్ తోడల్లుడు విశాఖ ఎంపీ భరత్ కు దోచిపెట్టారు. 54.79 ఎకరాల ప్రభుత్వ భూములను గీతంకు ధారాదత్తం చేస్తున్నారు.
- మదర్సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కు విశాఖ కాపులుప్పాడ ఐటీ పార్క్ లో 3.55 ఎకరాలు కేటాయించారు.
- నారావారి కుటుంబానికి అత్యంత సన్నిహితురాలైన రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీపార్థసారథి డైరెక్టర్‌గా ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్‌కు నెల్లూరులో 2,776 ఎకరాలు కేటాయించారు. విజయవాడలో కూడా ఆర్టీసీకి చెందిన 4.15 ఎకరాలు, రూ.600 కోట్ల విలువైన భూమిని, ఇదే లులుకు 99 ఏళ్లు అప్పగించారు. చివరకు ప్రజా వ్యతిరేకతతో వెనక్కు తగ్గారు.



# రాష్ట్రం అప్పుల కుప్ప

- రెండేళ్లు తిరక్కుండానే చంద్రబాబు ప్రభుత్వం రూ.3.40 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది.
- బడ్జెట్ అప్పుల రూపంలోనే ఇప్పటికే రూ.1,80,603 కోట్లు అప్పులు చేయడం ఆందోళనకరంగా మారింది.
- ప్రభుత్వ గ్యారెంటీలతో ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా మరో రూ.1,12,504 కోట్ల అప్పులు చేశారు.
- అమరావతి రాజధాని పేరుతో అదనంగా రూ.47,387 కోట్ల అప్పు.
- ఇంత భారీగా అప్పులు చేసినా అభివృద్ధి కనిపించదు.. సంక్షేమం అమలు కాలేదు.. హామీలు నెరవేర్చకుండా మోసం చేశారు.
- ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించారు.
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన రూ.3.31 లక్షల కోట్ల అప్పుల్లో రూ.2.73 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలకు చేరగా.. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పుల్లో ప్రజలకు ఏమీ ఒరగడం లేదు.
- 2023-24లో వైయస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు రూ.2,36,486.61 కోట్లు కాగా, ఆ ఏడాది ప్రభుత్వ ఆదాయం రూ.1,73,767 కోట్లు. అప్పుడు రెవెన్యూ లోటు రూ.36,682 కోట్లు కాగా, ద్రవ్య లోటు రూ.62,719 కోట్లు.
- అదే చంద్రబాబు తొలి ఏడాది 2024-25లో దారుణ పరిస్థితి కనిపిస్తుంది. ఆ ఏడాది ప్రభుత్వ వ్యయం రూ.2,49,096 కోట్లు కాగా, ప్రభుత్వ ఆదాయం రూ.1,68,024.85 కోట్లు మాత్రమే.
- మరోవైపు రెవెన్యూ లోటు రూ.60,285 కోట్లు కాగా, ద్రవ్య లోటు రూ.81,071.18 కోట్లు. అంటే ఒక్క ఏడాదిలోనే రెవెన్యూ లోటు 55.84 శాతం పెరగ్గా, ద్రవ్య లోటు (అంటే అప్పు) 29.26 శాతం పెరిగింది.
- 2024-25 తర్వాత కూడా ద్రవ్యలోటు క్రమంగా పెరుగుతూనే ఉంది.

వైయస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి, చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 2025-26 ఆర్థిక సంవత్సరంలో 10 నెలల వరకు చూస్తే.. ద్రవ్యలోటు వైయస్సార్ సీపీ 5 ఏళ్ల హయాంలో కంటే చంద్రబాబు హయాంలో దారుణంగా పెరిగింది. వైయస్సార్ సీపీ హయాంలో రెండేళ్లు కోవిడ్ ఉంది. పైగా అన్ని హామీలు అమలు చేసి చూపించారు.

- వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో తొలి ఏడాది 2019-20లో ద్రవ్యలోటు 25.59 శాతం. 2020-21 కోవిడ్ సమయంలో కాస్త పెరిగి 31.82 శాతానికి చేరింది. ఆ మరుసటి ఏడాది 2021-22లో దాన్ని 14.08 శాతానికి నియంత్రించారు. 2022-23లో కూడా అది 24.97 శాతం కాగా, వైయస్సార్ సీపీ ప్రభుత్వ చివరి ఏడాది 2023-24లో కూడా ప్రభుత్వ మొత్తం వ్యయంలో ద్రవ్యలోటు 26.52 శాతం.
- అదే చంద్రబాబు హయాంలో తొలి ఏడాది 2024-25లో ఎలాంటి స్కీములూ లేకపోయినా, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లాంటి పథకాలేమీ లేకపోయినా, వైయస్సార్ సీపీ అమలు చేసిన పథకాలన్నీ ఆపేసినా కూడా.. ప్రభుత్వ మొత్తం వ్యయంలో ద్రవ్యలోటే ఏకంగా 32.55 శాతానికి పెరిగింది. ఇంకా 2025-26లో తొలి 10 నెలల్లో అది ఏకంగా 39.74 శాతానికి ఎగబాకింది.
- 2024-25లో రాష్ట్ర జీడీపీలో ద్రవ్యలోటు కూడా దారుణంగా ఉంది. చంద్రబాబు సీఎం అయిన తర్వాత తొలి ఏడాదిలో రాష్ట్ర జీడీపీలో ద్రవ్యలోటు (అప్పుల శాతం) ఏకంగా 5.08 శాతం. అదే వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆ 5 ఏళ్లలో చూస్తే, అప్పుడు రాష్ట్ర జీడీపీలో సగటు ద్రవ్యలోటు కేవలం 4.11 శాతం మాత్రమే.
- నాడు 2014-19 మధ్య కూడా చంద్రబాబు ఎన్‌బీసీ పరిధిని దాటి రూ.29,099 కోట్లు ఎక్కువ అప్పు చేశారు. అదే వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 2019-24 మధ్య ఎన్‌బీసీ పరిమితి కన్నా రూ.12,707 కోట్లు తక్కువ అప్పు చేశారు.
- ఆ తర్వాత 2024లో చంద్రబాబు మళ్లీ సీఎం కాగానే సీన్ రివర్స్. 2024-25లో ఎన్‌బీసీ పరిమితిని మించి రూ.17,953 కోట్లు ఎక్కువ అప్పు చేశారు.



# సుపరిపాలనకు బాబు వైరస్

- ఇంటివద్దకే పాలనకు గండి. సుపరిపాలనకు బాబు కుట్ర రాజకీయాల వైరస్.
- జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు ఇచ్చేవారు. ఇప్పుడు వివక్ష, పక్షపాతం, కుల రాజకీయాలు. ఇచ్చేది అరకొరే.. అది కూడా పచ్చ చొక్కాలకే.
- సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించే స్పందన లాంటి కార్యక్రమాలను రద్దు చేసిన దుర్మార్గపు సర్కారు.
- ఇప్పుడు కొత్తగా లబ్ధిదారుల ఎంపికే లేదు. ఇంటింటికీ సేవలు లేవు. గ్రామాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలకు మంగళం. గ్రామ సచివాలయాల్లో ఆధార్ సహా ఇతర సేవలు లేని గతి. జగన్ హయాంలో ఈ కింది సేవలు సచివాలయాల ద్వారా పారదర్శకంగా, సకాలంలో అందేవి.
- రేషన్ కార్డు దరఖాస్తులు, మార్పులు మరియు కొత్త కార్డుల జారీ
- పింఛన్ల దరఖాస్తులు మరియు పంపిణీ
- రైతు భరోసా, అమ్మ ఒడి, విద్యా దీవెన వంటి సంక్షేమ పథకాలకు అర్హుల నమోదు
- జనన, మరణ, ఆదాయం, కులం, నివాస ధ్రువపత్రాల జారీ
- ఆరోగ్యశ్రీ, వైద్య సేవలకు సంబంధించిన సహాయం
- విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ
- పన్నులు, హౌస్ ట్యాక్స్, ఇతర స్థానిక చెల్లింపుల సేవలు
- ఉద్యోగ సమాచారం మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నమోదు
- మహిళా సంక్షేమం, పెన్షన్, వికలాంగుల సేవలకు సహాయం
- గ్రామ/వార్డు స్థాయిలో సమస్యల పరిష్కారం మరియు ప్రజా వినతుల స్వీకరణ